# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 22 | ఎడిటర్ : అయితాబత్తుల రాజశేఖర్ | శుక్రవారం 14 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amlapuram Vol:10 Issue : 22 14-03-2025 Edirtor : AITHABATHULA RAJASEKHAR Pages : 8 Rs: 5/-





## నేటి నుంచి 5 రోజులు జాగ్రత్త



**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో నేటి నుంచి వచ్చే ఐదు రోజులు తీవ్ర వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మార్చి 18 వరకు కొన్ని ప్రాంతాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు ఈ వేడికి అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

**అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాలు**

ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, ములుగు, పెద్దపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వనపర్తి, గద్వాల్, నారాయణ్‌పేట్ జిల్లాల్లో 41 నుంచి 43 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

**వడగాలుల ప్రభావం %డ% ఆరోగ్య సమస్యలు**

తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల డీహైడ్రేషన్, తలనొప్పి, మూర్ఛెక్కు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఎక్కువ సమయం బయట గడిపే వారు దాహం తగ్గించే విధంగా చల్లని ద్రవ పదార్థాలు తీసుకోవాలి. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు బయటకు వెళ్లకుండా ఉంటే మంచిది.

**జాగ్రత్తలు & సూచనలు**

ప్రజలు దుప్పటి లేదా మఫ్లర్‌తో తల కప్పుకుని బయటకు వెళ్లాలి. నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, లెమన్ జ్యూస్ తరచుగా తాగాలి. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య వేడిని తట్టుకోలేని వారు బయటకు వెళ్లకుండా ఉండటం ఉత్తమం. హీట్ స్ట్రోక్ ప్రమాదం ఉన్నందున సాధ్యమైనంత వరకు సౌకర్యవంతమైన వస్త్రధారణ పాటించాలి.

## నన్ను ప్రపంచబ్యాంకు జీతగాడు అన్నారు: చంద్రబాబు

- విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన తొలి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనన్న చంద్రబాబు
- దేశంలో కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశామని వెల్లడి
- 1988లోనే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామన్న సీఎం




**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన తొలి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 1988లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని... విద్యుత్ రంగాన్ని జనరేషన్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ మిషన్ గా విభజించామని చెప్పారు. ఎనర్జీ ఆడిటింగ్ ను తీసుకొచ్చామని... దేశంలో కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశామని తెలిపారు. అసెంబ్లీలో ఇంధన శాఖపై జరిగిన చర్చలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు వివరాలను వెల్లడించారు. వ్యవసాయానికి వినియోగించే విద్యుత్ కు ఛార్జీలను యూనిట్ చొప్పున వసూలు చేసే పరిస్థితి ఉండేదని... ఆ పరిస్థితి నుంచి శ్లాబ్ రేటుతో రైతులను ఆదుకున్నది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు. 2014లో రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉండేదని... 2014 డిసెంబర్ కు ఎక్కడా కరెంట్ కొరత లేకుండా చేశామని, 2018 నాటికి మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ ఇస్తున్నామని గర్వంగా చెపుతున్నానని అన్నారు. మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ తీసుకొచ్చామని తెలిపారు. తనను ప్రపంచబ్యాంకు జీతగాడు అని విమర్శలు చేశారని చెప్పారు.




## రూ.800, రూ.900 నాణేలు దర్శనం

- వార్త 3లో..



## ఉచిత గ్యాస్ సిలిండర్ తీసుకునేవారికి అలర్ట్

- మిగతా 2 లో..

## విశ్వవిద్యాలయాల్లో అక్రమాలకు ఇకపై తావుండదు

- యూనివర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా చర్యలు: మంత్రి లోకేశ్
- ఆంధ్రా యూనివర్సిటీలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ
- యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై లోకేశ్ వివరణ

**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అక్రమాలకు ఇకపై తావుండదని, తప్పు చేసేవారు భయపడేలా కూటమి ప్రభుత్వ చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా జరిగిన చర్చలో ఆంధ్రా విశ్వవిద్యాలయంలో జరిగిన అన్యాయాల గురించి గట్టిగా ప్రస్తావన వచ్చింది.టీడీపీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సభ దృష్టికి తీసుకొచ్చారు. వైసీపీ హయాంలో విద్యాసంస్థల్లో పాలన పూర్తిగా క్షీణించిందని, ముఖ్యంగా ఆంధ్రా విశ్వవిద్యాలయంలో అనేక అవకతవకలు జరిగాయని వారు ఆరోపించారు.గతంలో ఏయూ వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన ప్రసాదరెడ్డి వైసీపీ అధ్యక్షుడిలా వ్యవహరించారని ఎమ్మెల్యే గణబాబు మండిపడ్డారు. విద్యాసంస్థలు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారిపోయాయని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, ఏయూ మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని

- తరువాయి 2లో..

## మార్చి 17 నుంచి ఏపీ లోటెన్త్ ఎగ్జామ్స్

**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఆంధ్రప్రదేశ్ లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6,19,275 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 3,15,697 మంది బాలురు, 3,03,578 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల నిర్వహణను ప్రశాంతంగా, అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అధికారులను పలు కీలక ఆదేశాలు ఇచ్చారు.

**పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు**

పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 3,450 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 163 సమస్యాత్మక కేంద్రాలు గా గుర్తించబడ్డాయి. ఈ కేంద్రాల్లో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు అమర్చనున్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి మార్చి 12న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**పరీక్షా కేంద్రాల్లో కఠిన నియమాలు**

పరీక్ష కేంద్రాల్లోకి చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఇతరులెవరికీ మొబైల్ ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదు.ఎవరికైనా ఫోన్ తీసుకురావాల్సి వస్తే, ఆ ఫోన్లను గేటు వద్ద సేకరించి భద్రపరచాలని సూచించారు. పరీక్షల సమయంలో పేపర్ లీక్, తప్పుడు వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రాల 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించనున్నారు.

**ప్రత్యేక ఏర్పాట్లు**

పరీక్ష తేదీలు: మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు.మొత్తం పరీక్షా కేంద్రాలు: 3,450 .సమస్యాత్మక కేంద్రాలు: 163.హాజరయ్యే విద్యార్థుల సంఖ్య: 6,19,275.బాలురు: 3,15,697.బాలికలు: 3,03,578.

- తరువాయి 2లో..

## తిరుమల కొండపై అక్రమ నిర్మాణాలు.. హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

- తిరుమలలో నిర్మాణాలపై జాగ్రత్తగా వ్యవహరించాలన్న హైకోర్టు
- తిరుమల కాంక్రీట్ జంగిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- అక్రమ నిర్మాణాలు కొనసాగితే అటవీ ప్రాంతం కనుమరుగవుతుందని ఆందోళన



**తిరుమల మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తిరుమల పుణ్యక్షేత్రంలో నిర్మాణాలపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన మఠాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. తిరుమలలో నిర్మాణాల

- తరువాయి 2లో..

## వేతన బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు

### ఉద్యోగులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్?



**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. గతంలో పెండింగ్లో ఉన్న వేతన బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి రాష్ట్రానికి సంబంధించిన రూ. 25,000 కోట్ల మేర బకాయిలు ఉన్నాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వెల్లడించింది.

**ఈ నెలాఖరుకే తొలి విడత చెల్లింపులు**

ప్రభుత్వం మొదటి దశలో జీపీఎఫ్ (జనరల్ ప్రావిడెంట్ ఫండ్), రిటైర్మెంట్ ప్రయోజనాల రూపంలో రూ. 4,000 నుంచి 5,000 కోట్ల వరకూ చెల్లించాలని నిర్ణయించింది.

- తరువాయి 2లో..



## నటుడు పోసాని మురళీ.. మళ్లీ జైలుకే..

- వార్త 5లో..

## నేడు సాయంత్రం నుంచి జనసేన ఆవిర్భావ సభ

**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ రేపు (శుక్రవారం) సాయంత్రం 3.30 గంటలకు ప్రారంభం కానుందని పార్టీ నేత నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా వేస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్ఘాటన ప్రసంగం చేసే అవకాశం ఉంది.

**భారీ బందోబస్తు ఏర్పాటు**

సభ ప్రశాంతంగా నిర్వహించేందుకు 1600 మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాట్లు చేసినట్టు

- తరువాయి 2లో..



## సంపాదకీయం

# కాలుష్య కాసారం

దేశం కాలుష్య కాసారంగా మారుతున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. స్విస్ ఎయిర్ టెక్నాలజీకి చెందిన ప్రతిష్టాత్మక సంస్థ 'ఐక్యు ఎయిర్' తాజాగా విడుదల చేసిన 'ది వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్-2024' ప్రకారం ప్రపంచంలోని 20 అత్యంత కాలుష్య నగరాల్లో 13 మన దేశంలోనే ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధాని నగరంగా ఢిల్లీ కొనసాగుతూనే ఉంది. అస్సాం-మేఘాలయ సరిహద్దుల్లోని బైర్నిహట్ పట్టణం వాయు కాలుష్యంలో ఢిల్లీని మించిపోయి, అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానంలో నిలవడం మరింత ఆందోళనకరం! మేఘాలయకు చెందిన ఈ చిన్న నగరంలో అభివృద్ధి పేరుతో విచ్చలవిడిగా పరిశ్రమలు ఏర్పాటు చేయడమే ఈ పరిస్థితికి కారణం. ఈ నివేదిక ప్రకారం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బహమాస్, బార్బడోస్, గ్రెనడా, ఎస్టోనియా, ఐస్‌లాండ్ దేశాలు మాత్రమే ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాల మేరకు వాయు కాలుష్యాన్ని నియంత్రించగలిగాయి. భారత్ 2023తో పోలిస్తే అత్యధిక కాలుష్య ర్యాంకుల్లో మూడవ స్థానం నుండి ఐదవ స్థానానికి చేరి కొంత మెరుగైన ఫలితాలు సాధించినట్టు నివేదిక పేర్కొంది. పి.ఎం 2.5 స్థాయిని 7 శాతానికి తగ్గించగలిగింది. అయినప్పటికీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్ తదితర దేశాల సరసన డేంజర్ జోన్‌లోనే కొనసాగుతుండటం, కాలుష్య నగరాల సంఖ్య పెరుగుతుండటం పొంచిఉన్న ముప్పునకు నిదర్శనం.

చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ 2023 లోనే కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవిత కాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ హెచ్చరిక చేసింది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలకు మించిన కాలుష్యంలో దేశంలోని మొత్తం జనాభా మగ్గుతోంది. ప్రతి క్యూబిక్ మీటర్‌కు 40 మైక్రోగాముల కాలుష్యానికి అనుమతి ఇస్తూ మన దేశం రూపొందించుకున్న సొంత నాణ్యతా ప్రమాణాలు సైతం ఆచరణలో అమలు కావడం లేదు. జాతీయ పరిమితి కన్నా అధికంగా కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో దేశంలోని 67.4 శాతం జనాభా జీవనం సాగిస్తోంది. 2023లోనే విడుదలైన 'ది లాన్‌సెట్ ప్లానెటరీ హెల్త్' నివేదిక ప్రకారం మన మహా నగరాలన్నీ వాయు కాలుష్యంతో అతలాకుతలమౌతున్నాయి. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం ద్వారా దేశం మొత్తం మీద ప్రజానీకం సగటున 5.2 సంవత్సరాల జీవితాన్ని కోల్పోతున్నారు. వాయు కాలుష్య సంబంధిత రోగాల ద్వారా ప్రతి సంవత్సరం 15 లక్షల మంది మరణిస్తున్నారు. దేశ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న వాటిలో వాయు కాలుష్యం ఐదవ స్థానంలో నిలుస్తోంది. ఈ కారణంగా ఢిల్లీలో 50 శాతం మంది చిన్నారుల ఊపిరితిత్తులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే 2019 నవంబర్‌లో అత్యున్నత న్యాయస్థానం 'నరకానికన్నా అధ్వాన్నంగా ఢిల్లీ నగరం తయారైంది' అని వ్యాఖ్యానించింది. ఆ సమయంలోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరుణ్ మిశ్రా 'పేలుడు పదార్థాలు అమర్చి ప్రతి ఒక్కరినీ చంపేయడం మంచిది.' అని అన్నారంటే అప్పటికే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అయినా, పాలకులలో స్పందన లోపించడంతో, ఆ దుస్థితి దేశమంతా విస్తరిస్తోంది.

వాయు కాలుష్యానికి, వాతావరణ మార్పులకు దగ్గర సంబంధం ఉన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ల పేరుతో కార్పొరేట్లకు ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు దేశ వ్యాప్త వాయు కాలుష్యంలో 51 శాతానికి పరిశ్రమలు వెదజల్లే విష వాయువులే కారణమని తేలినా నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరచడం ద్వారా వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉన్నప్పటికీ స్పందన శూన్యం. స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరుతో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పలు పాలసీల్లోనూ కాలుష్య నియంత్రణ చర్యల ప్రస్తావన లేకపోవడం తీవ్రమైన లోపం! కార్పొరేట్ల లాభాల కోసం సామాన్యుల ప్రాణాలను సమిధలుగా చేసే ఈ తరహా విధానాలను ప్రభుత్వాలు ఇప్పటికైనా విడనాడాలి. తక్షణం కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలి. అడవులను పరిరక్షించడంతో పాటు, వీలైన అన్ని ప్రాంతాల్లోనూ చెట్లను పెంచాలి. ఈ తరహా చర్యలే కాలుష్య కోరల నుండి ప్రజానీకాన్ని కాపాడుతాయి.

# ఉచిత గ్యాస్ సిలిండర్ తీసుకునేవారికి అలర్ట్

**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

%ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'దీపం-2' పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ ఇప్పటికీ బుక్ చేసుకోని లబ్ధిదారులు ఈ నెలాఖరులోగా తమ మొదటి సిలిండర్ బుక్ చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ సూచించారు. ఎవరైనా ఈ గడువులోగా బుకింగ్ చేయకపోతే, అందుకునే మూడు సిలిండర్లలో ఒకటి కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**ఏప్రిల్ నుంచి రెండో సిలిండర్ బుకింగ్**

ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే పథకాన్ని ప్రకటించింది. మొదటి సిలిండర్ తీసుకున్నవారికి ఏప్రిల్ నుంచి రెండో సిలిండర్ బుకింగ్ అవకాశాన్ని ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**97 లక్షల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారు**

'దీపం-2' పథకం కింద ఇప్పటివరకు 97 లక్షల మంది లబ్ధిదారులు తమ మొదటి గ్యాస్ సిలిండర్‌ను బుక్ చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా ఉచిత సిలిండర్ పొందని వారు వెంటనే బుకింగ్ చేయాలని సూచించారు. ఇది ప్రభుత్వ సహాయాన్ని పూర్తిగా పొందే అవకాశాన్ని కల్పిస్తుంది.

**మరోసారి పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధర - లబ్ధిదారులకు అవగాహన**

ఈ పథకాన్ని ప్రతి హక్కుదారుని ఉపయోగించుకునేలా చేయడం కోసం ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గ్రామ, పట్టణ స్థాయిలో ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటోంది. ఉచిత



సిలిండర్ పొందే అర్హత కలిగిన వారు ఆలస్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ సూచించింది.

# ఏపీ ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలకు లోకేశ్ శ్రీకారం !

**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమరావతి అసెంబ్లీలోని పేషిలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల అధ్యక్షతన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ..విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పచ్చజెండా ఊపారు. ఇంటర్మీడియట్‌లో విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కాలేజీల వైపు ఆకర్షించేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులను తయారు చేసేందుకు 2025-26 విద్యాసంవత్సరం నుంచి క్యాలెండర్‌లో మార్పులు చేపట్టారు.

**ఏపీ ఇంటర్మీడియట్ విద్యలో కీలక - ఏప్రిల్ 1 నుంచే ప్రభుత్వ కళాశాలలు**

ఇంటర్ విద్యలో కీలక మార్పులు జరగబోతున్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి జూన్ 1వ తేదీకి బదులుగా ఏప్రిల్ 1 నుంచే ప్రభుత్వ కళాశాలలు ప్రారంభమవుతాయి. జూన్ 1వ తేదీకి బదులుగా ఏప్రిల్ 7 నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలను మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు. ట్యాబులేషన్ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు. డిజిలాకర్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సజావుగా ఆన్‌లైన్ యాక్సెస్ ఉండేలా 1973 నుండి 2003 వరకు ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల డేటాను డిజిటలైజ్ చేస్తారు.

**ఎలక్టివ్ సబ్జెక్టులను 2వ సబ్జెక్టుగా**

విద్యార్థులకు సబ్జెక్టుల ఎంపికలో సౌలభ్యాన్ని పెంచి, బహుళవిభాగ అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఈ విద్యాసంవత్సరం నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎలక్టివ్ సబ్జెక్టులను 2వ సబ్జెక్టుగా ప్రవేశపెట్టనున్నారు. లాంగ్వేజెస్, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాల్లోని 24 ఆప్షన్స్‌లో ఒక సబ్జెక్టును 2వ సబ్జెక్టుగా ఎంపిక చేసుకోవచ్చు. జూనియర్ కళాశాలల్లో ఎంబైపీసీ ప్రవేశపెట్టాలనే ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా ఈ విద్యాసంవత్సరం నుంచి మ్యాథ్స్, బయాలజీ సబ్జెక్టులు అంతర్భాగాలుగా 6 సబ్జెక్టులతో ఎంబైపీసీ కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 14 సబ్జెక్టులకు (సైన్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్ సహా) సవరించిన సిలబస్‌తో కొత్త పాఠ్యపుస్తకాలు ఈ విద్యా సంవత్సరం నుంచే అమలులోకి వస్తాయి.

**ఏపీ ఇంటర్మీడియట్ విద్యలో కీలక**
**బాటనీ, జువాలజీలు కలిపి ఒకే సబ్జెక్టు**

ఇంటర్మీడియట్‌లో ఇప్పటివరకు రెండు సబ్జెక్టులుగా పరిగణిస్తున్న మ్యాథ్స్ ఏ, బీ లను ఇకపై ఒకే సబ్జెక్టుగా విలీనం చేశారు. అలాగే బైపీసీ విద్యార్థులకు బాటనీ, జువాలజీలు కలిపి ఒకే సబ్జెక్టు ఉండేలా విలీనం చేశారు. ఈ విలీనం వల్ల ఆయా సబ్జెక్టులకు సమాన వెయిటేజీ లభిస్తుంది. ఈఏపీసెట్, జేఈఈ, నీట్ వంటి పరీక్షలకు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను



సన్నద్ధం చేయడానికి సమగ్ర పోటీ పరీక్షల కోచింగ్ మెటీరియల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు తయారు చేస్తుంది. ఈ మెటీరియల్ బోర్డు పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మెటీరియల్ ను ఉచితంగా అందజేస్తారు.

**ప్రశ్నల్లో 10 శాతం తప్పనిసరిగా బహుళ-ఎంపిక ప్రశ్నలు**

కాంపిటీటివ్ బేస్డ్ ఎసెస్‌మెంట్ కోసం ఇంటర్మీడియట్, సైన్స్, హ్యూమనిటీస్ విభాగాల ప్రశ్నల్లో 10 శాతం తప్పనిసరిగా బహుళ-ఎంపిక ప్రశ్నలు (%వీజూ%లు), ఖాళీలను పూరించే రూపంలో ఒక మార్కు ప్రశ్నలు ఉండేలా కొశ్చన్ పేపర్ రూపొందించాలని నిర్ణయించారు. %చీూఖీ% స్థాయి ప్రకారం సిలబస్ సవరణ, వృత్తి విద్యార్థుల కోసం డ్యుయల్ సర్టిఫికేషన్‌ను ప్రవేశపెట్టనున్నారు. నైపుణ్య పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి వీలుగా ప్రమాణాలను నిర్ణయించారు. సమగ్ర నిబంధనలను అభివృద్ధి చేయడం, %చీూఖీ% స్థాయి ప్రకారం వృత్తిపరమైన సిలబస్‌ను మెరుగుపరచడం కోసం భారత ప్రభుత్వ జాతీయ మండలితో సహకరించేలా ప్రణాళిక రూపొందించారు. వృత్తిపరమైన కోర్సుల పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు పరిశ్రమలకు అవసరాలకు తగ్గట్టుగా సవరించడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవాలని నిర్ణయించారు.

# విశ్వవిద్యాలయాల్లో అక్రమాలకు ఇకపై తావుండదు

ఇతర విశ్వవిద్యాలయాల్లోనూ సమగ్ర విచారణ జరిపించాలని కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు.

**లోకేశ్ స్పందన**

ఈ ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, ఆంధ్రా విశ్వవిద్యాలయంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ఇప్పటికే విచారణకు ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు."ఏయూ విషయంలో ఎవరైనా తప్పుచేశారంటే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. విచారణ పూర్తైన వెంటనే దోషులకు శిక్ష పడేలా చూస్తాం," అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, విశ్వవిద్యాలయాల్లో పాలనలో పారదర్శకతను తీసుకురావడం కోసం కఠిన నియంత్రణలు అమలు చేస్తామని, విద్యాసంస్థల్లో భయభ్రాంతులు లేకుండా విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**విశ్వవిద్యాలయాల్లో సంస్కరణలు**

మున్ముందు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి పరిశీలన జరిపి, అవసరమైన చోట్ల సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం యోచన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో అవినీతి, అక్రమ నియామకాలు, రాజకీయ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు."విద్యా సంస్థలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కేంద్రాలు కావాలి. రాజకీయాలకు అవి వేదికలుగా మారడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అసహనం వ్యక్తం చేస్తోంది. అందుకే అవినీతి నిరోధక చర్యలు తీసుకుంటున్నాం," అని లోకేశ్ తెలిపారు. %ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ, "ఏయూ లో జరిగిన అక్రమాలపై విచారణ కొంత కాలంలో పూర్తి చేసి, దోషులకు తగిన శిక్షలు విధించాలి," అని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో నైతికత, ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.అంతేకాకుండా, భవిష్యత్తులో విద్యాసంస్థల్లో రాజకీయ జోక్యాన్ని నివారించేలా చట్టాలను మరింత కఠినతరం చేయాలని పలువురు ఎమ్మెల్యేలు అభిప్రాయపడ్డారు.ఆంధ్రా విశ్వవిద్యాలయంలో జరిగిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం విజయవంతమైన విచారణ చేపట్టి, విద్యా వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష మంత్రి లోకేశ్ హామీ మేరకు త్వరలోనే విచారణ నివేదిక రానుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు విద్యా రంగాన్ని ఎంతవరకు ప్రభావితం చేస్తాయో చూడాలి.

# మార్చి 17 నుంచి ఏపీ లోటెన్త్ ఎగ్జామ్స్

సీసీ కెమెరాల ఏర్పాట్లు: సమస్యాత్మక కేంద్రాల్లో అమలు.సంక్షిప్త విద్యార్థుల (సార్వత్రిక విద్యాపీఠం) పరీక్షలు: మార్చి 17 నుంచి 28 వరకుహాజరయ్యే విద్యార్థులు: 30,344.

**పరీక్షల హాల్ టికెట్లు**

విద్యాశాఖ ఇప్పటికే హాల్ టికెట్లను జారీ చేసింది. విద్యార్థులు వాటిని వాట్సాప్ ద్వారా కూడా పొందే అవకాశం కల్పించారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్‌లైన్ నంబర్ 0866-2974540 కు ఫోన్ చేయాలని సూచించారు.పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకం. అందువల్ల పరీక్షల నిర్వహణను ప్రశాంతంగా, అవాంఛనీయ సంఘటనలు లేకుండా చేయడానికి ప్రభుత్వం పలు కఠిన చర్యలు తీసుకుంటోంది. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, పోలీసు పహారా, నిషేధాజ్ఞలు వంటి చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకుని, సమయాన్ని సద్వినియోగం చేసుకుని, పరీక్షలకు బాగా సిద్ధం కావాలని సూచిస్తున్నారు.

# వేతన బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు

ఉద్యోగులకు గతంలో పెండింగ్‌లో ఉన్న డబ్బులు త్వరగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

**కేంద్ర నిధుల వినియోగం**

ఈ చెల్లింపులకు అవసరమైన నిధులను కేంద్రం నుంచి అందే వాటితో నిర్వహించనున్నట్లు ఆర్థిక శాఖ అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి వచ్చే నిధులను ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం వినియోగించనున్నారు. దీంతో ప్రభుత్వం మెల్లగా ఆర్థిక ఇబ్బందులను సమర్థంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తోంది.

**ఉద్యోగుల కోసం మరిన్ని ప్రయత్నాలు**

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. బకాయిలను తీర్చడం ద్వారా ఉద్యోగుల నమ్మకాన్ని పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. వేతనాలు, ఇతర ప్రయోజనాల విషయంలో కూడా త్వరలోనే మరిన్ని నిర్ణయాలు తీసుకునే అవకాశముందని అధికార వర్గాలు తెలియజేశాయి.

# తిరుమల కొండపై అక్రమ నిర్మాణాలు..

విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని టీటీడీకి సూచించింది. ఎంతో సుందరమైన తిరుమలను కాంక్రీట్ జంగిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తిరుమలలో అక్రమ నిర్మాణాలు ఇలానే కొనసాగిస్తే కొంతకాలం తర్వాత అక్కడి అటవీ ప్రాంతం కనుమరుగవుతుందని హైకోర్టు ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. తిరుమలలో ధార్మిక సంస్థలు, మఠాల పేరుతో ఎలా పడితే అలా నిర్మాణాలు చేస్తామంటే కుదరదని హైకోర్టు స్పష్టం చేసింది. ఒక మఠం చేపట్టిన అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే చర్యలకు ఆదేశించామని పేర్కొన్న హైకోర్టు .. తిరుమలలో నిర్మాణాలు చేపట్టిన పలు మఠాలకు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని దేవాదాయ శాఖ కార్యదర్శి, టీటీడీ ఈవో, టీటీడీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు ఆదేశాలు జారీ చేస్తూ తదుపరి విచారణను మే 7వ తేదీకి వాయిదా వేసింది.

# నేడు సాయంత్రం నుంచి జనసేన ఆవిర్భావ సభ

అధికారులు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. సభా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సమగ్ర భద్రతను ఏర్పాటు చేశారు.

**సౌకర్యాల ఏర్పాటు**

సభకు హాజరయ్యే ప్రజలకు మంచినీరు, ఆహారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని నిర్వాహకులు తెలిపారు. వేదిక వద్ద 12 అంబులెన్సులు, మెడికల్ బృందాలను సిద్ధం చేసి అత్యవసర వైద్యం అందించే ఏర్పాట్లు చేశారు. సభను నిరాటంకంగా నిర్వహించేందుకు అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు.

**మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు**

సభలో పాల్గొనే మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. అలాగే, మహిళలకు ప్రత్యేక టాయిలెట్లు, విశ్రాంతి గదులు, మెడికల్ సదుపాయాలను అందుబాటులో ఉంచారు. వీటితోపాటు సభలో క్రమశిక్షణ పాటించేలా పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక మార్గదర్శకాలు ఇచ్చారు.

# రూ.800, రూ.900 నాణేలు దర్శనం




**పొట్టి శ్రీరాముల జిల్లా మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
రూ. 1, 2, 5, 10, 20 నాణేలు రోజూ చూస్తూనే ఉంటాం.. కానీ రూ.800 నాణేలను ఎప్పుడైనా చూశారా? రూ.900 నాణెం కూడా ఉందని తెలుసా..? పలువురు ప్రముఖుల స్మృతి చిహ్నంగా మింట్ చాలా కొద్ది సంఖ్యలో ఇలాంటి నాణేలను ముద్రిస్తుంటుంది. ఇలా ముద్రించిన నాణేలను ప్రత్యేకంగా అమ్మకానికి పెడుతుంది. తాజాగా పొట్టి శ్రీరాములు జిల్లా అనుమసముద్రం గ్రామానికి చెందిన మహ్మద్ వాయిస్ రూ.800, రూ.900 నాణేలను తెప్పించుకున్నాడు. దేశంలో తొలిసారి విడుదలైన ఈ నాణేలను ఫిబ్రవరి 20న ఆన్ లైన్ లో ఆర్బీఐ అమ్మకానికి పెట్టింది. వెంటనే ఆర్డర్ చేయగా మార్చి 10న తనకు అందాయని వాయిస్ చెప్పారు. జైన తీర్థంకరుడు పార్శ్వనాథుడి జయంతి సందర్భంగా ముంబయి మింట్ ఈ నాణేలను ముద్రించింది. వెండితో తయారు చేసిన ఈ నాణేలు ఒక్కోటి 40 గ్రాముల బరువుంది. కాగా, కరెన్సీ సేకరించే హాబీ ఉన్న మహ్మద్ వాయిస్ వద్ద 170 దేశాలకు చెందిన నాణేలు, కరెన్సీలు ఉన్నాయట.




# అమరావతిలో జరిగింది భూ స్కాం.. బొత్స సత్యనారాయణ



**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
మాజీ ముఖ్యమంత్రిని భూ బకాసురుడు అని మాట్లాడటం సరికాదని చెప్పాం అంటూ బొత్స సత్యనారాయణ అన్నారు. 2019 నుంచి జరిగిన స్కాంలపై మాట్లాడాలని అన్నారు. మేము 2014 నుంచి మాట్లాడాలని అడిగాం. అమరావతి భూములు, స్కిల్ స్కాంలు, అగ్రిగోల్డ్ దందాలు అన్నీ విచారణ చేయాలని అడిగాం విశాఖ సిట్ విచారణపై రిపోర్టులు బయట పెట్టాలని అడిగాం. నిరాధార ఆరోపణలు చేయటం సరికాదని చెప్పాం.

**అమరావతిలో జరిగింది భూ స్కాం - ప్రభుత్వానికి దశ, దిశా లేదు**

ప్రభుత్వానికి నిర్దిష్టమైన ఆలోచన లేదు. ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్న అధికారులపై కూడా విచారణ చేయనని కోరుతున్నాం. ప్రభుత్వానికి దశ, దిశా లేదు. ఎదుటి వాళ్ళను అవమానపరచాలన్న ఆలోచన తప్ప మరొకటి కనిపించలేదు. 2019 నుంచి జరిగిన స్కాంలపై విచారణ చేసుకోమని చెప్పాం కదా. డిజిటల్ కరెన్సీ పై మాట్లాడారు.. అది సరైనది కాదు. మాపై వచ్చిన ఆరోపణలు మేం ఖండించడం లేదు.. సమర్థించడం లేదు. మీ దగ్గర ఆధారాలు ఉంటే చూపించమని కోరుతున్నాం. మనుషుల మీద బురద చల్లాలని చూస్తున్నారు.

**ఏ చర్చ జరిగినా సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం**

సభలో లేని వ్యక్తులపై మాట్లాడకూడదు. కొన్నిసార్లు అలవాటులో జరుగుతుంది. ప్రత్యేకంగా మాట్లాడితే సంప్రదాయం కాదని చెప్పాం. అమరావతిలో జరిగింది భూ స్కాం. ఏ చర్చ జరిగినా సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం అర్థం లేని ఆరోపణలు చేస్తే మేం సమాధానాలు చెప్పలేం. వైసీపీ మీద.. మా నాయకుడు మీద బురద చల్లాలని ఆరోపణలు చేశారు కాబట్టే మేం సభ నుంచి వాకౌట్ చేశాం అని బొత్స సత్యనారాయణ తెలిపారు.

# చంద్రబాబును కలిసిన నాగం జనార్ధన్ రెడ్డి

**అమరావతి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా మాజీ మంత్రిగా పనిచేసిన నాగం జనార్ధన్ రెడ్డి అసెంబ్లీలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.అనేక సంవత్సరాల తర్వాత కలిసిన నాగంను చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు.”ఎలా ఉన్నారు నాగం గారూ? ఆరోగ్యం బాగుందా చాలా కాలమైంది కలిసింది” అంటూ ఆప్యాయంగా పలకరించారు.నాగం కుటుంబం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.అలాగే పిల్లలు ఏం చేస్తున్నారు ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి అని సూచించారు.ఓబులాపురం మైనింగ్ వివాదంపై ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం నేతలు తీవ్ర ఉద్యమం చేశారు.అప్పట్లో తెలుగుదేశం నేతలపై కేసులు నమోదయ్యాయి. వాటిలో నాగం జనార్ధన్ రెడ్డి పేరు కూడా ఉంది. ఈ కేసుల విచారణలో భాగంగా గత గురువారం విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. చంద్రబాబును కలిసిన నాగం జనార్ధన్ రెడ్డి చంద్రబాబును కలిసిన నాగం జనార్ధన్ రెడ్డి



అయితే ఈ కేసులను ఎట్టకేలకు కోర్టు కొట్టివేయడం చంద్రబాబు హర్షించారన్నారు.ఈ సందర్భంగా నాగం జనార్ధన్ రెడ్డి అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును కలిశారు. ఇద్దరూ పాత రాజకీయ జ్ఞాపకాలను తలచుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాటి ప్రజా ఉద్యమాలు, ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన కీలక సంఘటనలు గురించి చర్చించారు.”నాగం గారు ఫైర్ బ్రాండ్ లీడర్. పార్టీ ఆదేశిస్తే వెనుకంజ వేయకుండా ముందుండే వారు” అని చంద్రబాబు గుర్తుచేశారు.నాగం ఎమోషనల్‌గా వ్యవహరించే వారు, ప్రజా సమస్యలపై ఎప్పుడూ పోరాటం చేసే వ్యక్తి అని అన్నారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్ రెడ్డి స్పందిస్తూ, “నాలుగవసారి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడటం నాకు ఎంతో సంతోషంగా ఉంది” అని అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలు సమగ్ర అభివృద్ధి సాధించాలని, ప్రజలు అన్ని రంగాల్లో విజయాలను అందుకోవాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు.”తెలుగు ప్రజల భవిష్యత్తు బంగారు రోజులు రావాలన్నదే నా ఆకాంక్ష” అని అన్నారు.నాగం జనార్ధన్ రెడ్డి చంద్రబాబు భేటీ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. రాజకీయంగా కొత్త అనుబంధాలు ఏర్పడతాయా తెలుగుదేశం పార్టీలో ఆయన మళ్లీ కీలకంగా మారతారా అనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఇదే సమయంలో చంద్రబాబు, నాగం మధ్య రాజకీయ భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధి, పార్టీ వ్యూహాలు వంటి అంశాలు చర్చకు వచ్చాయని తెలుస్తోంది.పాత మిత్రులు చంద్రబాబు %-% నాగం జనార్ధన్ రెడ్డి మధ్య జరిగిన ఈ స్నేహపూర్వక భేటీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.నాగం తిరిగి తెలుగుదేశం పార్టీలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందా అనే చర్చలు కూడా ఊపందుకున్నాయి.

# ఇరాన్ బీచ్‌లో ‘బ్లడ్ రెయిన్’..

**రక్త ప్రవాహంలా సముద్రంలోకి చేరుతున్న వర్షపు నీరు**

**ఎరుపు వర్ణంలోకి మారిన తీరప్రాంతం**

**సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో**



ఇరాన్ లోని రెయిన్ బో ఐలాండ్ లో రక్తంలా ఎర్రని రంగులో వర్షం కురిసింది. ఆకాశం నుంచి ధారగా కురుస్తున్న వర్షం అక్కడి కొండలపై చేరగానే ఎరుపు వర్ణంలోకి మారిపోతోంది. అది రక్తపు నీరులా ప్రవహించి సముద్రంలోకి చేరుతోంది. దీంతో బీచ్ మొత్తం ఎరుపు రంగులోకి మారి భయపెడుతోంది. ఏటా ఈ దృశ్యం చూసేందుకు లక్షలాదిగా పర్యాటకులు ఇరాన్ లో వాలిపోతుంటారు. తాజాగా కొంతమంది టూరిస్టులు రెయిన్ బో ఐలాండ్ లో వర్షాన్ని ఎంజాయ్ చేశారు. ఎరుపు రంగులో రక్తాన్ని తలపించేలా పారుతున్న వరద నీటిలో గంతులు వేశారు. సముద్ర తీరంలోని గుట్టలపై పడిన వర్షం జలపాతంలా కిందకు దూకుతుంటే కేరింతలు కొట్టారు. ఈ ఎర్రని ప్రవాహాన్ని ఓ నెటిజన్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో ఈ వీడియో వైరల్ గా మారింది. ప్రకృతిలోని వింతలకు ఇదొక ఉదాహరణ అని, ఉన్నఫళంగా అక్కడికి చేరాలని ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. రెయిన్ బో ఐలాండ్ ప్రాంతంలో చాలా ఏళ్ల క్రితం ఓ అగ్ని పర్వతం ఉండేదని, దాని నుంచి వెలువడిన లావా చల్లారి ఈ దీవి ఏర్పడిందని ఇరాన్ చరిత్రకారులు చెబుతున్నారు. అక్కడి మట్టిలో ఐరన్ ఆక్సైడ్ కంటెంట్ చాలా అధిక మోతాదులో ఉంటుందని, వర్షపు నీరు రక్త వర్ణంలోకి మారడానికి కారణం ఇదేనని వివరణ ఇచ్చారు. ఈ అరుదైన దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు రెయిన్ బో ఐలాండ్ కు వస్తుంటారని చెప్పారు.

# ఫాల్కన్ 9 రాకెట్‌లో సాంకేతిక సమస్య.. సునీత రాక మరింత ఆలస్యం

**గతేడాది జూన్ 5 నుంచి అంతరిక్షంలోనే సునీత, బచ్ విల్‌మోర్**

**వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం**

**తాజాగా ‘క్రూ 10’ మిషన్‌తో రెడీ అయిన నాసా ఫాల్కన్ 9 రాకెట్ హైడ్రాలిక్ వ్యవస్థలో సమస్యతో ఆగిన ప్రయోగం**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ రాక మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. ఆమెను తీసుకొచ్చేందుకు సిద్ధమైన ఫాల్కన్ 9 రాకెట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో ‘క్రూ 10‘ మిషన్ ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టంలో సమస్య కనిపించడంతో ప్రయోగాన్ని ఆపివేసినట్టు నాసా ప్రకటించింది. సమస్యను పరిష్కరించి మరో వారం రోజుల్లో ప్రయోగం చేపడతామని పేర్కొంది. ఫాల్కన్ 9 రాకెట్ క్రూ10 మిషన్‌లో నలుగురు వ్యోమగాములు అంతరిక్ష కేంద్రం చేరుకుంటారు. వీరు అక్కడ ఉండి, అక్కడ చిక్కుకుపోయిన సునీత, బచ్ విల్‌మోర్‌లను భూమిపైకి పంపుతారు. నిజానికి క్రూ 10 అంతరిక్ష నౌక నిన్ననే అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం కావాల్సి ఉంది. 19న వారు భూమిపైకి రావాల్సి ఉంది. అయితే, తాజాగా సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారి రాక మరిన్ని రోజులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. కాగా, వారం రోజుల ప్రయోగాల నిమిత్తం సునీత, విల్‌మోర్ గతేడాది జూన్ 5న ‘స్టార్ లైనర్’లో అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. అప్పటి నుంచి వారు అక్కడే ఉంటున్నారు. వారిని భూమ్మీదకి తీసుకొచ్చేందుకు ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా ‘క్రూ 10’ అంతరిక్ష నౌకను సిద్ధం చేశారు.



# పవన్ రాక కోసం చిత్రాడ ఎదురుచూపు



**కాకినాడ, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
: ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడ్డా పిఠాపురం. పిఠాపురం మండలం చిత్రాడలో శుక్రవారం జనసేన 12వ ఆవిర్భావ సభ, జయ కేతనం సభ జరగనున్నాయి. ఇందుకోసం చిత్రాడ సర్వాంగసంద్రంగా ముస్తాబైంది. తెలంగాణ నుంచి అప్పుడే అభిమానులు తరలివచ్చారు .అదేవిధంగా కర్ణాటక ,మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాల అభిమానులు కూడా గురువారమే చేరుకున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మొత్తం పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలతో నింపేశారు .ఇక అన్ని రహదారులు పూర్తిగా పవన్ ఫోటోలతో నిండిపోయాయి. దారి పొడవునా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సర్వాంగ సుందరంగా వేదిక సిద్ధమైంది. వేదికపై 250 మంది కూర్చునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పర్యవేక్షణ చేస్తున్న మంత్రులు తెలిపారు. అదేవిధంగా కనీసం 50 వేల మంది పైగా కూర్చునేలా కుర్చీలు ఏర్పాటు చేశారు. మిగిలిన వారు నిలబడి చూసినా వారికి కనిపించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మయసభను తలపించే విధంగా వేదిక ముస్తాబు చేశారు. సినిమా డైరెక్టర్ తో ఈ వేదికను తయారు చేయించినట్లు నాయకులు వెల్లడించారు. పవన్ ఎప్పుడు వస్తారు ఎలా ప్రసంగిస్తారు, ఏం ప్రసంగిస్తారు, అన్న ఆసక్తి నెలకొంది. గత ఏడాది ఆవిర్భావ సభకు ఎన్నికలు వచ్చాయి. దాంతో ఎన్నికల మూడ్ లో ప్రసంగించారు. కూటమి గెలవడం, పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి కావడంతో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం పరిధిలోనే ఈ సభ ఏర్పాటు చేయడంతో పవన్ ఎలాంటి ప్రసంగం చేస్తారు అంటూ ప్రతి ఒక్కరు ఎదురుచూస్తున్నారు. అందరికీ దారి పొడవున భోజనాలు, బిరియాని, మంచినీరు ,మజ్జిగ ఇలా అన్ని సౌకర్యాలు సమకూర్చినట్లు మంత్రులు నాదెండ్ల మనోహర్, దుర్గేష్ తెలిపారు.





# ఉప ముఖ్యమంత్రి పర్యటన సాగనుంది ఇలా..



**కాకినాడ, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం కాకినాడ వస్తున్నారు. శుక్రవారం ఉదయం 9.55 గంటలకు బేగంపేట ఎయిర్పోర్టుకు చేరుకుని విమానం ద్వారా 10 40 అక్కడి నుంచి మంగళగిరి క్యాంపు కార్యాలయంకు వెళ్తారు. అక్కడి నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు హెలికాప్టర్ ద్వారా పిఠాపురం బయలుదేరుతారు .సాయంత్రం3:45కు చిత్రాడలోని బహిరంగ సభా ప్రాంగణం వద్దనున్న హెలిపాడ్ కు చేరుకుంటారు .రాత్రి 7:30 వరకు జనసేన ఆవిర్భావ దినోత్సవం ,జయకేతనం బహిరంగ సభలో ప్రసంగిస్తారు .అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా రాత్రి 7.50 నిమిషాలకు జేఎన్టీయూ గెస్ట్ హౌస్ కు చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు .శనివారం ఉదయం 9:15 నిమిషాలకు కాకినాడ ఎస్పీ కార్యాలయంలోని హెలిపాడ్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్లో మంగళగిరి బయలుదేరుతారు






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
శుక్రవారం 14 మార్చి 2025

## ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపి హర్ష కుమార్



కాట్రేనికోన మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పాలెపు లక్ష్మి ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను అమలాపురం మాజీ ఎంపీ జి వి హర్ష కుమార్ గురువారం పరామర్శించారు.గురువారం పల్లం గ్రామంలోని ఎంపీపీ ఇంటికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఆమె భర్త ధర్మరావును,కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమలలో సర్పంచ్ లు మాల్లాడి వీర బాబ్జి,మల్లాడి ఏడు కొండలు,నాయకులు, నల్లా నరసింహ మూర్తి,ఓలేటి సతీష్, మల్లాడి నారాయణ రావు,పట్టా రమేష్,కోలాటి సత్యం,రేవు ధర్మారావు,దాసరి కాసుబాబు,సంగాని చిన్ని,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అధికారులు కార్యకర్తలు తదితరులున్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కు సన్మానం



ముమ్మిడివరం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
ముమ్మిడివరం ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ నివాసంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ కుమార్ ఘనంగా సన్మానించారు. అశోక్ దంపతులు సాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో నగర్ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి, నియోజకవర్గ క్రిస్టియన్స్ సెల్ అధ్యక్షులు కాశి లాజర్, మోర్త ప్రసాద్, నీతిపూడి వంశీ, బూరుగు కళ్యాణ్, దాగే సత్తిబాబు, దేవరపల్లి ప్రసాద్,శేఖర్,చౌదరి,జాగు సత్తిబాబు, గంటి రాజేష్,కాశి అరుణ్, పాల్గొన్నారు.

## ఘనంగా ముప్పర్తి వెంకటరత్నం జయంతి




మలికిపురం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
మలికిపురం,సఖినేటిపల్లి మండలాల ప్రజలకు 75 సంవత్సరాలనుండి నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏ ఎఫ్ డి టి విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ముప్పర్తి వేంకట రత్నం చిరస్మరణీయలని ఏ ఎఫ్ డి టి పాలకవర్గ అధ్యక్షులు డాక్టర్ పద్మారాజు,కార్యదర్శి మంగెన వేంకట సత్యనారాయణ మూర్తి తెలిపారు.ముప్పర్తి వేంకట రత్నం జయంతి సందర్భంగా గురువారం ఏ ఎఫ్ డి టి విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో హైస్కూల్,జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థి సంఘ నాయకులు పోలిశెట్టి గణేష్ పాల్గొన్నారు.

## కాలనీ వాసులకు రగ్గులు పంపిణీ




మలికిపురం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
కార్డ్ ఇంటర్నేషనల్(నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్) పౌండర్ డాక్టర్ సుమన్ సి మల్లాడి,డాక్టర్ మంజుల మల్లాడి,అమెరికా దేశంలో స్థిరపడి హైదరాబాదులో కేంద్రంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ గురువారం సఖినేటిపల్లి మండలం అప్పనరాములనిలంక ఓఎన్జిసి కాలనీ కి చెందిన మహోన్నతుడు క్రీస్తుకల్వరి మందిరం సభ్యులకు రగ్గులు పంపిణీ కార్యక్రమము ఆ సంస్థ డైరెక్టర్ రాజశేఖర్ చొప్పల ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఇందుకూరి సుబ్బరాజు చేతుల మీదుగా వృద్ధులకు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న కార్డ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆర్గనైజేషన్ సభ్యులందరికీ సర్పంచ్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ నల్లి శివకుమార్,దేవ దయానంద్,పాస్టర్ నెల్లూరు రాజు,సంఘస్తులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం సేకరణకు సన్నద్ధం కావాలి

### - జాయింట్ కలెక్టర్ నిషాంతి

అమలాపురం, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం సేకరణకు సర్వ సన్నద్ధం కావాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్, మేనేజింగ్ డైరెక్టర్ జిలానీలు వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రబీ సీజన్లో ధాన్యం సేకరణ, ప్రజా పంపిణీ వ్యవస్థ, దీపం 2 పథకాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్లో ధాన్యం సేకరణ కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రతి రైతుకు మేలు జరిగే విధంగా ఉండాలన్నారు. సరైన మద్దతు ధర లభించేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు అంకితభావం జవాబుదారీతనంతో పని చేయాలని ఆమె సూచించారు.



దేశానికి వెన్నెముక అయిన రైతు సంక్షేమమే పరమావధిగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రతి అధికారి పాటుపడాలన్నారు. శాఖల వారీగా ధాన్యం సేకరణకు అవసరమైన మౌలిక సదుపాయాలు స్థితిగతులను శాఖల వారీగా సమీక్షించి ఇంకా అవసరమైన సౌకర్యాలపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎం. బాల సరస్వతి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ. ఉదయ భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, పౌర సరఫరాల సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, మార్కెటింగ్ శాఖ ఏడి కె.విశాలాక్షి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి.నాగలక్ష్మి, జిల్లా సహకార అధికారి ఎస్.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా జూట్ సంచులు వినియోగం పెంచాలి

### - అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




సూపర్ మార్కెట్లు, రైతు బజార్లు తదితర వస్తు విక్రయ ప్రాంతాల్లో ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా జూట్ సంచులు వినియోగాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్ లో ఆయన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర మూడో శనివారం కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల విక్రయ దారులను గుర్తించి విక్రయాలు నిలుపుదల చేయాలని, వాటి స్థానంలో ప్రత్యేకంగా ఎస్. హెచ్.జి సంఘాల ద్వారా జూట్ బ్యాగులు తయారీకి చర్యలు తీసుకోవాలని, సూపర్ మార్కెట్లు, రైతు బజార్లు ప్రవేశ ద్వారాల వద్ద జ్యూట్ బ్యాగులు విక్రయాలను నిర్వహించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ సంచుల సప్లై దారులను గుర్తిస్తూ డ్వాక్రా సంఘాలకు జ్యూట్ బ్యాగుల తయారీ ద్వారా ఉపాధిని కల్పించడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెట్టకుండా రీసైక్లింగ్ చేస్తూ తిరిగి విక్రయాలు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని మున్సిపల్, పంచాయతీ అధికార్లకు సూచించారు. పలు దుకాణాల్లో హోటళ్ళలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి వాటి స్థానంలో అరిటాకులు, ఇస్తరాకులు, పేపర్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని పెంచాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర యాప్ లో కార్యక్రమాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించాలనే ఇతివృత్తంతో ఈ నెల 15వ తేదీన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లా పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా సిపిఓ వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం బాషా, డిఎం హెచ్ఓ దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ కార్తీక్, డిపిఓ శాంతలక్ష్మి, డి.ఆర్.డి.ఏ పిడి శివశంకర్ ప్రసాద్, డ్వామా పిడి ఎస్.మధుసూదన్, మున్సిపల్ కమిషనర్లు వీఐపీ నాయుడు, రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

### - 19,217 మంది విద్యార్థులకు 110 కేంద్రాల ఏర్పాటు
### - అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి



అమలాపురం, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
ఈ నెల 17 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు అస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి విద్య, పోలీస్ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లపై ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 19,217 విద్యార్థులు 110 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేసామని చెప్పారు. చీఫ్ సూపరింటిండెంట్ మినహా ఎవరి మొబైల్ ఫోన్ ను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. జిరాక్స్, నెట్ సెంటర్లన్నీ మూసి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పెయిన్ కిల్లర్ ఔషధాలతో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. విద్యుత్ శాఖ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పోలీస్ శాఖ ప్రశ్నావళి జవాబు పత్రాలు తరలింపులో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే తహసిల్దారు సూచనల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని ఆదేశించారు. హాల్ టికెట్ చూపిన విద్యార్థులను ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే విధంగా ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల రూట్లలో బస్సులు నడపాలని ఆదేశించారు. ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను పర్యవేక్షణకు నియమించడం జరిగిందన్నారు. సమస్యాత్మకంగా గుర్తించిన పసలపూడి, మొగలి కుదురు, కొత్తపేట పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం బాషా, పదో తరగతి పరీక్షల కంట్రో లింగ్ అధికారి హను మంతరావు డిఆర్ఓ రాజకుమారి ఆర్టీసీ ట్రాన్స్కో రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చరిత్రలో మొల్ల రామాయణానికి ప్రత్యేక స్థానం

### - జాయింట్ కలెక్టర్ నిషాంతి
### - ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

అమలాపురం, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



సంస్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని తేనె లొలికే అచ్చమైన తెలుగులో రచించిన ఖ్యాతి మహా కవయిత్రి మొల్లమాంబకే దక్కుతుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి కొనియాడారు. గురువారం అమలాపురం కలెక్టరేట్ లో కవయిత్రి మొల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి జేసీ నిషాంతి, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ కవయిత్రి ఆత్మకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు అన్ని శాఖలకు దిశానిర్దేశం చేస్తూ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించారన్నారు. తొలి తెలుగు రచయిత్రిగా చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని మొల్ల పదిలపరుచుకుందన్నారు. రామాయణాన్ని ఎందరో పండితులు రచించినప్పటికీ మొల్ల రామాయణానిది విశిష్ట స్థానమన్నారు. నాటి శ్రీకృష్ణదేవరాయలు సైతం మొల్ల రామాయణాన్ని మెచ్చి ఆమెను సన్మానించారన్నారు. మొట్ట మొదటి తెలుగు రచయిత్రే కాకుండా తొలి శూద్ర రచయిత్రి కూడా మొల్లమాంబేనన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, డీఈవో షేక్ సలీం భాషా, దేవాలయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి నగదు బహుమతి కవితలపోటీ

సఖినేటిపల్లి మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



మార్చి 21 ప్రపంచ కవితా దినోత్సవం మరియు మార్చి 30 విశ్వవసు ఉగాది సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కవితలపోటీ నిర్వహించనున్నట్లు శ్రీ శ్రీ కళావేదిక సి.ఈ .ఓ. కత్తిమండ ప్రతాప్ తెలిపారు .సఖినేటిపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతాప్ శ్రీ శ్రీ కళావేదిక నిరంతర సాహిత్య క్రతువులో భాగంగా కవులందరినీ ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో నగదు బహుమతి కవితలపోటీ నిర్వహిస్తున్నామన్నారు. కవితలపోటీలో విజేతలైనవారికి మొదటి బహుమతి రెండు వేలు రూపాయలు , ద్వితీయ బహుమతి 1500రూపాయలు , తృతీయ బహుమతి వెయ్యి రూపాయలు , నాలుగవ బహుమతి 600రూపాయలుతో పాటు పది మందికి 500 చొప్పున కన్సొలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు . వివరాలకు99080 66242, 98664 81047 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు . ఈ నెల 16 వతేదీలోగా కవితలు శ్రీ శ్రీ కళావేదిక వాట్సాప్ గ్రూపుల్లో రాయాలని కోరారు . విజేతలకు ఈనెల 23 న రాజమహేంద్రవరం ఆనం రోటరీ హాలు లో జరిగే కార్యక్రమంలో నగదు బహుమతితో పాటు , జ్ఞాపిక , శాలువా , ప్రశంసా పత్రంతో సత్కరిస్తామని కత్తిమండ ప్రతాప్ తెలిపారు .కవులు కళాకారుల ప్రోత్సాహక వేదికగా అనేక కార్యక్రమాలు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నామని ప్రతాప్ తెలిపారు





అసెంబ్లీలో లోకేష్ గారితో ఎమ్మెల్యే లు అయితాబత్తుల ఆనందరావు గారు, నక్కా ఆనందబాబు గారు, విజయకుమార్ గారు, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు గారు

తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం మార్చి 14, శుక్రవారం 2025



# రుణాలు రద్దు చేయాలి

## అపార్ట్మెంట్ లు అప్పగించాలి

### టిడ్కోపై చట్ట సభలో గళమెత్తిన ఎమ్మెల్యే వేగుళ్ళ



అమలాపురం, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

టిడ్కో రుణాలు రద్దు చేయాలని తక్షణమే అపార్ట్మెంట్లు లబ్ధిదారులకు అందజేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు డిమాండ్ చేశారు. టిడ్కో అపార్ట్మెంట్లపై అసెంబ్లీలో గురువారం మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గళం ఎత్తారు. గడిచిన ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం టిడ్కో లబ్ధిదారులను మోసం చేసిందన్నారు. 95 శాతం పూర్తి అయిన ప్లాట్లను కూడా లబ్ధిదారులకు అప్పగించలేదని పేర్కొన్నారు. లబ్ధిదారుల పేరిట లోన్లు తీసుకుని ఆ సొమ్ములను దారిమల్లించారనీ ఆరోపించారు. టిడ్కో ఋణాలు రద్దుచేసి, లబ్ధిదారులకు ప్లాట్లు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అప్పట్లో ఏపీ లోనే మొట్టమొదట గా మండపేట లో 4064 ఇళ్ళు మంజూరు అయ్యాయన్నారు. తర్వాత 2064 మొత్తం 6,140 మంజూరు అయ్యాయని సభ దృష్టి కి తీసుకువచ్చారు. 2019 నాటికి మండపేట లో 95 శాతం పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటి కి కనీసం మూడు వేల ప్లాట్ లు కూడా అప్పగించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి తొమ్మిది నెలలు అయిందన్నారు. ప్రతి లబ్ధిదారులు ఎంతో ఆందోళన తో ఎప్పుడిస్తారని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. 2016 లో లబ్ధిదారులు, లక్ష, రు 50 వేలు చెల్లించారని వీరికి ఇప్పటి వరకు వడ్డీ, అద్దె రూపేణా భారం ఒక్కరికీ లక్షలు వరకు పెరిగిందని వివరించారు. వైసిపి రుణాలు రద్దు చేస్తామని చెప్పి రూ 500 వారికి మాత్రమే రద్దు చేసిందన్నారు. ముఖ్యంగా వీటిపై రుణాలు తెచ్చుకుని వైసిపి ప్రభుత్వం వేరే దానికి వాడుకున్నారని విమర్శించారు. కాగా లబ్ధిదారులకు బ్యాంక్ నోటీసులు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే రుణాలు రద్దు చేయాలని కోరారు.

# నటుడు పోసాని మురళీ.. మళ్లీ జైలుకే.





గంఉటూరు, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ముద్దాయిగా ఉన్న పోసాని కృష్ణమురళినీ గత రాత్రి పది గంటల సమయంలో పట్టాపురం న్యాయవాది ఇంటి ముందు సిఐడి పోలీసులు హాజరు పరిచారు. గంటపాటు ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి ఈనెల 26వ తేదీ వరకు అనగా 14 రోజులు పోసానికి రిమాండ్ విధించింది. అనంతరం సిఐడి పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. అనంతరం వైసిపి లీగల్ సెల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోసానిపై పెట్టిన కేసులో 111 సెక్షన్ అప్లై కాదు అని న్యామూర్తి మా వాదనలతో ఏకీభవించారు.. కూటమి ప్రభుత్వానికి ఇదొక చెప్పపెట్టు అని చెప్పవచ్చు. రేపు ఉదయం రెగ్యులర్ కోర్టులో బెయిల్ వేస్తాము. పోలీసులు రాజకీయ నాయకులకు తొత్తులుగా మారి 111 సెక్షన్ ప్రకారం కేసులు కడుతున్నారు. ప్రతీ చోట 111సెక్షన్ అప్లై కాదు అని మేము వాదించాము ఈ విషయములో మేము విజయం పొందాము. ప్రతి పోలీస్ స్టేషన్లో 16 కేసులు నమోదు చేసారు. 15కేసులలో 41ఎ నోటీసులు కోర్టు ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వైసీపీ నాయకులపై కేసులు నమోదు చేస్తుంది. ఏడేళ్ల కన్నా పైన శిక్షపడే కేసులకు ఈ 111 సెక్షన్ వర్తిస్తుంది అని తెలియజేశారు..

# జన్మభూమి ఎక్స్ప్రెస్ రైలు దారి మళ్లింపు...

## సికింద్రాబాద్ స్టాప్ రద్దు

**ఏప్రిల్ 25వ తేదీ నుండి అమల్లోకి వస్తుందన్న అధికారులు**

**విశాఖపట్నం-లింగంపల్లి-విశాఖపట్నం మధ్య రోజూ నడుస్తున్న రైలు**

**చర్లపల్లి-అమ్ముగూడ-సనత్ నగర్ మీదుగా శాశ్వత ప్రాతిపదికన దారి మళ్లింపు**



అమరావతి, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జన్మభూమి ఎక్స్ప్రెస్ రైలు సికింద్రాబాద్ స్టాప్‌ను రద్దు చేశారు. ఏప్రిల్ 25వ తేదీ నుండి ఇది అమలులోకి వస్తుందని ఇండియన్ రైల్వే అధికారులు ప్రకటించారు. జన్మభూమి ఎక్స్ప్రెస్ రైలు విశాఖపట్నం-లింగంపల్లి-విశాఖపట్నం మధ్య ప్రతిరోజు నడుస్తుంది. ఈ రైలును దారి మళ్లిస్తున్నారు. చర్లపల్లి - అమ్ముగూడ - సనత్ నగర్ మీదుగా శాశ్వత ప్రాతిపదికన దారి మళ్లిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుండి ఈ రైలు సికింద్రాబాద్, బేగంపేట స్టేషన్ల వైపు వెళ్లదని అధికారులు వెల్లడించారు.

## మార్చి 15 నుంచి ఇంటింటికీ

# తిరిగి గృహా లబ్ధిదారుల్లో అవగాహాన కల్పించాలి

- జిల్లాలో ఏడు నియోజక వర్గాలలో 27,441 మంది లబ్దిదారులు గుర్తింపు
- పిఎంఏవై గ్రామీణ, అర్బన్ 1.0 పథకం కింద కాకుండా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రత్యేక గ్రాంట్
- గృహ నిర్మాణ పురోగతి మేరకు 4 దశల్లో ఆర్థిక సహాయం విడుదల చెయ్యాలి
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



రాజమహేంద్రవరం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లాలో ఏడు నియోజక వర్గాలలో అసంపూర్తిగా నిర్మాణ దశలో ఉన్న ఎస్ సి, బి సి, ఎస్ టి గృహ లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పూర్తి చెయ్యడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో మూడు దశల్లో ఆర్ధిక సహాయం అందించేయ్యనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా, డివిజన్, మండల క్షేత్ర స్థాయి, మండల ప్రత్యేక అధికారులతో గృహ నిర్మాణాల అదనపు ఆర్థిక సహాయం విడుదల చెయడం పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలలో భాగంగా పీఎం ఎవై గ్రామీణ, పట్టణ 1.0 పథకం కు అదనంగా గ్రాంట్ రూపంలో ఎస్ సి, బిసి లకు రూ.50 వేలు చొప్పున, ఎస్ టి లకి రూ.75 , పిజిటీ గ్రూప్ లకి రూ. లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందచేస్తున్నట్లు తెలియ చేశారు. ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి నిధుల విడుదల చెయ్యడం లో నాలుగు దశల్లో ఆర్థిక సహాయం విడుదల చెయ్యాలి అని పేర్కొన్నారు. తొలి, రెండవ దశల్లో రూ 15 వేలు చొప్పున, మూడు నాలుగు దశల్లో రూ.10 వేలు చొప్పున నిధులను లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులలో అవగాహన కల్పించే చర్యలలో స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రజలతో మమేకం అవ్వాలని కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. లబ్ధిదారులు గుర్తింపు విధానంలో కుల ధృవీకరణ తప్పనిసరి అని పేర్కొన్నారు. తాజా కుల ధృవీకరణ పత్రం ను నిర్ధారణ చేసుకుని మాత్రమే లబ్ధిదారులు గుర్తింపు ఉండాలని ఇందుకు , డిజిటల్ సర్టిఫికెట్ ను ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యడం ముఖ్యం అన్నారు. ఈ దశలో నిర్మాణాలు చేపట్టే వారి కోసం కొత్త మాడ్యూల్ అనుసరించి డేటా ఎంట్రీ చెయ్యాల్సి ఉంటుందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు , హౌసింగ్ ఏ ఈ , డి ఈ , ఈ ఈ లు నిర్మాణ దశల పురోగతిని అప్లోడ్ చెయ్యాలని ఆదేశించారు. జిల్లా గృహ నిర్మాణ అధికారి ప్రాజెక్ట్ డైరెక్టర్ పర్యవేక్షణా చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. స్టేజ్ కన్వర్షన్ కు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి మాత్రమే నిర్ధారణ చేయాలన్నారు. ఇండ్ల సందర్శన, కుల ధృవీకరణ, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవడం పై ప్రత్యేక అధికారులు దృష్టికేంద్రీకరించాలని ఆదేశించారు. గృహ నిర్మాణం లో టాయిలెట్స్, సోప్ పిట్స్ నిర్మాణం చేపట్టడం ముఖ్యం అన్నారు. ఫీల్డ్ విజిట్ సందర్భంలో తప్పనిసరిగా ఫోటో క్యాప్చర్ చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి ఎస్. భాస్కర్ రెడ్డి, డ్వామా పిడి ఎ. నాగమల్లేశ్వర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ బివి గిరి, జిల్లా పశు సంవార్ధక అధికారి కే. శ్రీనివాస రావు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు

# సౌర విద్యుత్‌తో ఛార్జీలు దిగివస్తాయి

**పీఎం సూర్యఘర్ సబ్సిడీ వినియోగించుకోవాలి**
**రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి**

రాజమహేంద్రవరం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో అగ్రశ్రేణి సోలార్ కంపెనీగా రాణిస్తూ, దేశంలో సోలార్ పరిశ్రమలలో రెండవ కంపెనీగా ఉన్న ఫ్రేయర్ ఎనర్జీ తమ తాజా రూఫ్‌టాప్ సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను రాజమండ్రిలో ప్రారంభించింది. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో గురువారం ఉదయం రిబ్బన్ కత్తిరించి, జ్యోతిప్రకాశనం చేసి ప్రారంభించారు. ఫ్రేయర్ ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ మార్ధా, డైరెక్టర్ రాధిక చౌదరి, సిబ్బంది స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రిలో సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. మంచి సర్వీసు ఇస్తూ, నిరంతర పర్యవేక్షణ చేస్తున్న ఫ్రేయర్ ఎనర్జీ సంస్థ ఇప్పటికే ప్రముఖ కంపెనీగా గుర్తింపు పొందిందన్నారు. నెలకు 10,12వేలు రూపాయలు బిల్లు వచ్చే వాళ్లకు సౌర విద్యుత్ అమర్చుకోవడం వలన మూడువేల రూపాయలకు విద్యుత్ బిల్లు తగ్గుతోందని సౌర విద్యుత్ వాడుకునేవాళ్ళు చెబుతున్నారని అన్నారు. మారుతున్న పరిస్థితులలో విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సౌర విద్యుత్, పవన విద్యుత్‌ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సౌర విద్యుత్‌ని ప్రోత్సహించడానికి పీఎం సూర్యఘర్ యోజన పథకంలో సబ్సిడీ ఇస్తున్నారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థిరమైన భవిష్యత్తు కోసం సౌర విద్యుత్తును ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాణ్యత గల విద్యుత్ కోసం సౌర, పవన విద్యుత్‌లను ప్రోత్సహిస్తున్నారని, ఇప్పుడు కేంద్రం కూడా సబ్సిడీ ఇవ్వడంతో రాయలసీమ వంటి ప్రాంతాల్లో సౌర విద్యుత్, పవన విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రంపచోడవరం తదితర గిరిజన ప్రాంతాలకు చెందిన యువత శిక్షణ పొంది శ్రీ సిటీలో సోలార్ పానెల్స్ తయారు చేసే యూనిట్‌లో ఉపాధి పొందుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో బొగ్గు కొరత వంటి పరిస్థితులను అధిగమించడానికి సౌర విద్యుత్‌ను ప్రోత్సహించాలన్నారు. వినియోగం పెరిగితే, సోలార్ పానెల్స్ ధరలు కూడా తగ్గుతాయని విశ్లేషించారు. ఫ్రేయర్ ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ మార్ధా మాట్లాడుతూ 'సౌర వ్యవస్థలో పెట్టుబడి పెట్టడం ద్వారా 25 నుండి 30 సంవత్సరాల వరకు ప్రయోజనం పొందవచ్చని సూచించారు. రాజమండ్రిలో గల అనుభవ కేంద్రాలతో, కస్టమర్లకు నేరుగా మద్దతు ఇవ్వడానికి, స్వచ్ఛ విద్యుత్ దిశగా పరివర్తనను సులభతరం చేయడానికి స్థానిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ రాధిక చౌదరి మాట్లాడుతూ గత 11ఏళ్లుగా తమ సంస్థ పనిచేస్తోందన్నారు. ఒక మెగావాట్ సౌర విద్యుత్‌కి 60నుంచి 70వేలరూపాయలు ఖర్చు అవుతుందని, కేంద్ర ప్రభుత్వం 30వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. అయితే మెగావాట్ పెరిగే కొద్దీ ప్రయోజనం ఎక్కువ ఉంటుందన్నారు. సౌర విద్యుత్ అమర్చుకోడానికి పదేళ్ల కాలపరిమితికి బ్యాంకు రుణాలు కూడా ఇస్తుందని, ఈ ఎం ఐ ల ద్వారా ఋణం తీర్చుకోవచ్చని ఆమె వివరించారు. ఋణం కూడా వెంటనే మంజూరు అవుతుందన్నారు. సోలార్ పానెల్స్ బిగించడం దగ్గర నుంచి సబ్సిడీ వచ్చేవరకు అన్ని కార్యకలాపాలు తాము నిర్వహిస్తామని చెప్పారు. ఐదేళ్లు గ్యారంటీతో పాటు యాప్ ద్వారా కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఒక్కసారి పెట్టుబడి పెడితే 20,25ఏళ్ళు చూసుకోవాల్సిన అవసరం లేదని, కరెంట్ బిల్లులు తగ్గడం ద్వారా మూడు నాలుగేళ్లలోనే పెట్టిన పెట్టుబడి రికవరీ అయిపోతుందని వివరించారు. నాణ్యమైన సౌర విద్యుత్‌ను అందించే దిశంగా తమ కంపెనీ కృషి చేస్తుందన్నారు

## 17న నన్నయలో

# అంతర్జాతీయ సెమినార్



రాజానగరం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన అంతర్జాతీయ సెమినార్ ను యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహిస్తున్నట్లు వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ తెలిపారు. యూనివర్సిటీ లో గురువారం దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలు తెలియజేశారు. "కంట్రోల్ ఆఫ్ నిట్రోసామినేష్ ఇన్ ఫార్మస్యూటికల్స్ అండ్ అనలిటికల్ టెస్టింగ్" అనే అంశంపై డిపార్టమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన అంతర్జాతీయ సెమినార్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ సదస్సులో ప్రధాన వక్తలుగా అమెరికాలోని సైజెన్ ఫార్మాసూటికల్స్ క్వాలిటీ అస్యూరెన్స్ డైరెక్టర్ డా. విష్ణు మారిశెట్టి, నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ ఆచార్య బి.జగన్మోహనరెడ్డి, అమెరికా లోని కెమ్ టెక్స్ లాబొరేటరీస్ సైంటిస్ట్ డా.నరేష్ కటారి, మాలేషియా ఐ.ఎన్.టి.ఐ. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డా.వి.రవి, ఆంధ్రయూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఎస్.పాల్ డగ్లస్, ఎన్.ఐ.టి. కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమరేందర్ రెడ్డి హాజరై ఉపన్యసిస్తారని చెప్పారు. సెమినార్ ప్రధాన అంశం పై పరిశోధకులు, అధ్యాపకులు పరిశోధన పత్రాలు సమర్పించవచ్చునని తెలిపారు. యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటర్నేషనల్ సెమినార్ కు రసాయనశాస్త్ర సంబంధిత సబ్జెక్టుకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు రిజిస్ట్రేషన్ చేయించుకుని, హాజరై సెమినార్ ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ ఆచార్య బి.జగన్మోహన్ రెడ్డి, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.కె.దీప్తి, అధ్యాపకులు డా.ఎస్.రామకృష్ణ, డా.సిహెచ్.మురళీకృష్ణ, డా.సిహెచ్.వెంకటపద్మరావు, పి.ఎస్.ఆర్. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల నాటికి నగరంలో సమూల మార్పులు

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే శ్రీనివాస్**

రాజమహేంద్రవరం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



రానున్న పుష్కరాల నాటికి నగరంలో సమూల మార్పులు చోటు చేసుకోనున్నాయని, పుష్కరాలకు ముందు...పుష్కరాల తరువాత అనే రీతిలో అభివృద్ధి పనులు ఉంటాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 42వ డివిజన్ మున్సిపల్ పార్కులో రూ. 21 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు, 47వ డివిజన్ టీవీ రోడ్డులో రూ.10 లక్షలతో సీసీ డ్రైనేజీ నిర్మాణానికి టిడిపి ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల్లో రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలని అసెంబ్లీలో కూడా అడుగుతున్నానని గుర్తు చేశారు. త్వరలో రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభం అవుతాయని, దీనిని సంబంధించి టెండర్, కాంట్రాక్టరు ఫైనల్ అయ్యారని, అసెంబ్లీ సమావేశాల తర్వాత పనులు మొదలవుతాయని తెలిపారు. నగరంలోని అన్ని పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఎక్కడికక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి సహకారంతో రాజమండ్రి నగర అవసరాలన్ని తీరుతాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ల వెంకటరాజు, కంటిపూడి శ్రీను, కేవీ శ్రీను, మరుకుర్తి రవి యాదవ్, దొడ్ల బాల, వానపల్లి శ్రీను, బేసరి చిన్ని, కవులూరి వెంకటరావు, జవ్వాది మురళి, మొకమాటి సత్యనారాయణ, శివారెడ్డి, బంగారు నాగేశ్వరరావు, మోతా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.లింగారెడ్డికి పిహెచ్.డి అవార్డు ప్రదానం

రాజానగరం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్ లింగారెడ్డికి కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం నుండి పిహెచ్.డి. అవార్డును వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ ప్రదానం చేసి అభినందించారు. గురువారం యూనివర్సిటీలో వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ లింగారెడ్డికి అవార్డును ప్రదానం చేసి వివరాలు తెలియజేశారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం నుండి లింగారెడ్డి పిహెచ్.డి. పూర్తి చేశారని అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన జిల్లాల్లోని హ్యూమన్ రిసోర్స్ అనలిటిక్స్ అండ్ టీచర్స్ పెర్ఫార్మెన్స్ విత్ రెస్పెక్ట్ టూ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌పై అధ్యయనం" అనే థీసిస్‌పై మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో పిహెచ్.డి. పూర్తి చేశారని చెప్పారు. గైడ్ గా డిపార్టమెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ డా.ఎన్.ఉదయభాస్కర్, కో గైడ్ గా సీతానగరం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.చిట్టిబాబు వ్యవహరించారని తెలిపారు. ఉన్నత విద్యకు ఉపయోగకరమైన చక్కని పరిశోధనను పూర్తి చేసిన డా.ఎస్.లింగారెడ్డిని వీసీ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది డా.ఎస్.లింగారెడ్డికి అభినందనలు తెలిపారు.ం



తెలుగురాష్ట్రం దినపత్రిక

# మొల్ల మాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి.



ఏలూరు మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కవయిత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక స్థానిక కలెక్టర్ బంగ్లా సమావేశ మందిరంలో కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసి ఉందన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని సాహసోపేతంగా రామాయణం రచించారని అన్నారు. మారుమూల ప్రాంతం నుండి నుండి వచ్చిన కవియత్రి అని ఆమె పేరుతో ప్రభుత్వం స్టాంప్ కూడా రిలీజ్ చేసిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి.నాగరాణి, బి.సి. కార్పోరేషన్ ఎడి ఎన్. పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

# కోకో గింజల కొనుగోలు.



ఏలూరు మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లా ఉద్యాన అధికారి, ఏలూరు వారి కార్యాలయంలో రైతు సంఘం ప్రతినిధులు మరియు కోకో సాగుదారుల మరియు కోకో కొనుగోలు చేసే వివిధ కంపెనీ ప్రతినిధులతో ఆఫ్ సీజన్ లో పండించిన కోకో గింజలు కొనుగోలు గురించి గురవారం ముఖాముఖి చర్చలు జరిగాయని జిల్లా ఉద్యాన అధికారి, డా. యస్.రామ్మోహన్ తెలిపారు. జిల్లాల్లో సుమారు 800 నుంచి 1000 టన్నుల వరకు పాత కోకో గింజలు రైతుల వద్ద ఉండిపోయాయని వాటిని కోకో కొనుగోలు చేసే కంపెనీలు కొనుగోలు చేయడం లేదని రైతు సంఘ ప్రతినిధులు వాపోయారు. సదరు విషయాన్నీ కోకో గింజలు కొనుగోలు చేసే కంపెని ప్రతినిధులతో చర్చించినపుడు ప్రస్తుతం ఉన్న పాత కోకో గింజలలో పాడైపోయిన, తాలు గింజలు ఎక్కువగా ఉన్నాయని వాటిని గ్రేడింగ్ చేసి శుభ్రపరచిన తరువాత కొనుగోలు చేస్తామని తెలియచేయడం జరిగిందన్నారు. ఆఫ్ సీజనులో పాత కోకో గింజలు నిల్వ చేసిన రైతులు కొత్త గింజలతో (ఈ సీజన్ వి) కలపకూడదని తెలిపారు. ఆ విధంగా కలపడం వలన వివిధ కంపెని వారు కొనుగోలుచేయడం లేదు కనుక గ్రేడింగ్ చేసిన ఈ సీజనులో వచ్చిన (జనవరి నుండి ) కోకో గింజలను ప్రస్తుత ధరలను అనుసరించి రూ. 600/- చొప్పున అందరు కోకో కంపెని ప్రతినిధులు కొనుగోలు చేస్తున్నారన్నారు. పాత కోకో గింజలు మరియు క్రొత్త గింజలను వేరువేరుగా భద్రపరచుకోవాలని రైతులకు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విధంగా చేసిన పిమ్మట కోకో కంపెని ప్రతినిధులు కొనుగోలు చేయుటకు సిద్ధముగా ఉన్నారని ఆయన తెలిపారు.

# టిడ్కో ఇళ్ల పనులను పూర్తి చేయండి ..

**ఐదేళ్లలో గత ప్రభుత్వం ఇళ్లను నాశనం చేసాయి.. అసెంబ్లీ ఎమ్మెల్యే అంజిబాబు**

భీమవరం, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



గత ప్రభుత్వం 5 ఏళ్లలో భీమవరంలోని టిడ్కో ఇళ్ల పనులను పూర్తి చేయకుండా నాశనం చేశాయని ఎమ్మెల్యే అంజిబాబు మండిపడ్డారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమవరంలో సుమారు 9500 ఇళ్ళు కట్టమని, 80 శాతం వరకు పూర్తి చేశామని, 20 శాతం మాత్రమే పూర్తి చేయాలని, కానీ వైసీపీ ప్రభుత్వం ఎటువంటి పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రస్తుతం స్లాబ్స్ లీక్ అయి, అద్దాలు పగిలిపోయయని, ఈ ఐదేళ్లలో ఆ ఇళ్లను నాశనం చేసేసారని, రోడ్లు లేవని, మాలిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని, 10 వేల మందికి సొంత ఇళ్ళను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014-19లో 7,01,480 ఇళ్లను ఏర్పాటు చేయాలని, 4,54,704 మంజూరు చేశామని, గత ప్రభుత్వం వాటిలో 2,38,360 ఇళ్లను రద్దు చేసిందని, 2,61,640 ఇళ్ళు కడతామని చెప్పిన అవి కూడా చేయలేదని, 57,040 మాత్రమే పూర్తి చేసారని అన్నారు.

# తణుకులో 15న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్

## పాల్గొనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

**ఈ నెల థీమ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువుల ప్రోత్సాహకం.**

**. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారంను "స్వచ్ఛ ఆంధ్ర" దినోత్సవంగా ప్రకటించి ప్రతి నెల ఒక్కొక్క జిల్లాను ఎంపిక చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దీనిలో భాగంగా మార్చి 15న పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యం, పరిశుభ్రతను పెంపొందించేందుకు "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ప్రోగ్రాం కోసం కార్యాచరణ మార్గదర్శకాలు విడుదల చేసి ప్రతినెల నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సూచికల ఆధారంగా పారిశుద్ధ్య చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బహుళ శాఖల సమన్వయంతో అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీ రాజ్, అటవీ, పర్యావరణ, విద్యా, ఆరోగ్య, రవాణా, సంక్షేమ శాఖలు సహా కీలక ప్రభుత్వ విభాగాలు భాగస్వాములుగా చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం కింద పట్టణాలు, గ్రామాలు, పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్ళు, అంగన్వాడీలు, మార్కెట్లు, రైలు, బస్ స్టేషన్లు, జాతీయ రహదారులు, టెక్స్టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఇందులో భాగంగా జిల్లాల నోడల్ అధికారిగా సిపిఓ వ్యవహరిస్తారన్నారు. ఈ నెల స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు పట్టణంలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి" అనే థీమ్‌తో నిర్వహించడం జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఉచిత చర్మ సంబంధిత వ్యాధుల శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



భీమవరం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

చర్మ వ్యాధులను నిర్లక్ష్యం చేయకూడదని, ప్రతిఒక్కరూ చర్మ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. భీమవరం జెపి రోడ్డులోని ఆనంద బ్లడ్ బ్యాంక్ వీధిలో ప్రియాంక స్కిన్ కేర్ సెంటర్ వద్ద పౌర్ణమి సందర్భంగా గురువారం ఉచిత చర్మ సంబంధిత వ్యాధుల శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. చర్మంపై ఎక్కడైనా, ఏదైనా తేడా కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డా ప్రియాంక వర్మ మాట్లాడుతూ చర్మ సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తిస్తే త్వరగానే నయం చేసుకోవచ్చునని, చర్మ వ్యాధులను నిర్లక్ష్యం చేయకూడదని, పరిశుభ్రత అనేది తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అనంతరం 112 మంది ఉచిత చర్మ సంబంధిత పరీక్షలు నిర్వహించారు. డిటిడిసి బాబు మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమి రోజున రాఘవరాజు ట్రస్ట్ ద్వారా ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సాయంత్రం హోమం చేస్తున్నామని అన్నారు. పిఎస్ఎన్ రాజు, వైద్యులు పాల్గొన్నారు.

# మంగళగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం..

**త్వరలోనే ఇళ్ల పట్టాల పంపిణీ!**

**ప్రముఖ దేవాలయాల తరహాలో లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డీపీఆర్ సిద్ధం!**

**మంగళగిరిలో శ్రీ సన్ ఫ్లవర్ హ్యాండ్ లూమ్స్ షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్**

మంగళగిరి, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




మంగళగిరిః కూటమి ప్రభుత్వంలో మంగళగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం వీజే కాలేజీ వద్ద బైపాస్ సర్వీస్ రోడ్డులో టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సన్ ఫ్లవర్ హ్యాండ్ లూమ్స్ షోరూమ్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సన్ ఫ్లర్ హ్యాండ్ లూమ్స్ ను రిబ్బన్ కట్ చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలి చేనేత చీరను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ, చెరువు, కొండ పోరంబోకు, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసముంటున్న వారికి పట్టాల పంపిణీ కసరత్తు ప్రారంభమైంది. మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. కార్పోరేట్ హాస్పిటల్ కు ధీటుగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తాం. ఇప్పటికే డిజైన్లు ఖరారయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డీపీఆర్ సిద్ధమైంది. మే నెల నుంచి పనులు ప్రారంభిస్తాం. ఏడాదిన్నరలో పూర్తిచేస్తాం. వాటర్ పైప్ లైన్, అండర్ గ్రౌండ్ గ్యాస్, పవర్ తో పాటు పార్కులు, కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తాం. ఇప్పటికే ఎస్ఎల్ఎన్ పార్కు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మంగళగిరిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రాజధాని అమరావతి నుంచి రోడ్ నెం.13,15ను మంగళగిరికి అనుసంధానించి ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రముఖ దేవాలయాల తరహాలో మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానికిదేవి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న ఎస్ఆర్ కేఆర్ కళాశాల వార్షికోత్సవం

**హాజరుకానున్న హీరో నితిన్, శ్రీలీల, ఎమ్మెల్యే అంజిబాబు**



భీమవరం మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈ నెల 15న భీమవరం ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి మురళీకృష్ణంరాజు తెలిపారు. గురువారం కళాశాల వార్షికోత్సవ వివరాలను వివరించారు. వార్షికోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, పాలకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు సాగి ప్రసాదరాజు, సాగి రామకృష్ణ నిశాంత్ వర్మలతో పాటు యాజమాన్య ప్రతినిధులు కూడా హాజరవుతున్నారని తెలిపారు. 14న కళాశాల ప్రాంగణంలో స్పోర్ట్స్ మీట్ కూడా జరుగుతుందని, 15న కళాశాల ప్రాంగణంలో కల్చరల్ మీట్ కూడా జరుగుతుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతిరాజు తెలిపారు. ఈ వార్షికోత్సవంలో జరిగే కల్చరల్ మీట్ లో సినీనటులు నితిన్, నటీమణి శ్రీలీలా పాల్గొనున్నారని సమాచారం. రాబిన్ హుడ్ చిత్రం ప్రమోషన్స్ లో భాగంగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని సమాచారం.

# 15 నుంచి ఆలిండియా టెన్నిస్ టోర్నమెంట్

**35 నుంచి 75ం డబుల్స్ విభాగల్లో పోటీలు .. పద్మరాజు**

భీమవరం, మార్చి 13 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఈనెల 15 నుంచి 21 వరకు కాస్మోపాలిటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ భీమవరం కాస్మో పాలిటీన్ క్లబ్ లో నిర్వహిస్తున్నామని క్లబ్ కార్యదర్శి పెన్మెత్స వెంకట రామరాజు, వివి సుబ్రహ్మణ్య వర్మ తెలిపారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. వెర్టెక్స్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) ఎండి వివిఅర్ వర్మ, మా క్లబ్ సభ్యుల ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నామని, మెన్స్ డబుల్స్ 35ం, 45ం,55ం,65ం, 70ం,75ం విభాగంలో టోర్నమెంట్ జరుగుతాయని తెలిపారు. భీమవరంలోని కాస్మో, ఎల్ హెచ్ టౌన్ హాల్, డిఎన్నార్, ఎస్ఆర్ కేఅర్ కళాశాల క్రీడ మైదానంలోని 8 కోర్టుల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, పలు రాష్ట్రాల నుంచి 220 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. 16న కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, వెర్టెక్స్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) ఎండి వివిఅర్ వర్మలు ప్రారంభిస్తారని తెలిపారు. సమావేశంలో ఏం సుబ్బరాజు, యుఆర్ పిఅర్ వర్మ, ఏ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## భారత్‌కు మాత్రమే ఆ సత్తా ఉంది..మిచెల్ స్టార్క్




భారత్‌కు మాత్రమే ఆ సత్తా ఉంది..మిచెల్ స్టార్క్ భారత క్రికెట్‌కు మరోసారి అంతర్జాతీయ వేదికపై ప్రశంసలు దక్కాయి.ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ భారత జట్టును భిన్న కోణంలో ప్రశంసిస్తూ,టీమిండియాకు ఉన్న విపరీతమైన బ్యాలెన్స్‌ను హైలైట్ చేశాడు.ముఖ్యంగా తాము ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించగలిగే ఆటగాడిగా కేఎల్ రాహుల్‌ను కీర్తించారు.ఫనాటిక్స్ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్టార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఒకేరోజు టెస్టు, వన్డే, టీ20 మ్యాచులు జరిగితే మూడు ఫార్మాట్లకు గణనీయమైన, అత్యుత్తమ జట్లు పంపగలిగే సామర్థ్యం ప్రపంచ క్రికెట్‌లో కేవలం భారతదేశానికే ఉందని పేర్కొన్నారు.మరే ఇతర దేశం ఏకకాలంలో అన్ని ఫార్మాట్లకు నాణ్యమైన ఆటగాళ్లను ఎంపిక చేయలేదని స్పష్టం చేశాడు. స్టార్క్ కేవలం భారత క్రికెట్ బలం గురించి మాత్రమే మాట్లాడకుండా, టీమిండియాలో అత్యంత వర్సటైల్ ప్లేయర్‌గా కేఎల్ రాహుల్‌ను ప్రత్యేకంగా ప్రశంసించాడు."అతడు నిజమైన మిస్టర్ ఫిక్సిట్! ఓపెనింగ్ నుంచి ఫినిషింగ్ వరకు, వికెట్ కీపింగ్ చేయగలడు, ఫీల్డింగ్‌లో మెరుపులు మెరిపిస్తాడు.ఏ స్థానంలోనైనా విస్తృత అనుభవం ఉన్న అద్భుతమైన క్రికెటర్," అని స్టార్క్ కొనియాడాడు.

భారత క్రికెట్‌పై తన అభిమానాన్ని చూపించిన స్టార్క్, కేఎల్ రాహుల్‌కి సంబంధించిన మరో ఆసక్తికర విషయాన్ని గుర్తుచేశాడు. రాబోయే ఐపీఎల్ 2024 సీజన్‌లో వీరిద్దరూ ఒకే జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ (%ణజ%) ఫ్రాంచైజీ మెగా వేలంలో స్టార్క్‌ను రూ. 11.75 కోట్లకు కొనుగోలు చేయగా, రాహుల్‌ను రూ. 14 కోట్లకు తీసుకుంది. భారత క్రికెట్‌ను పొగడటమే కాదు, ఎందుకు ఇది ప్రపంచంలోనే అత్యుత్తమంగా మారిందో కూడా స్టార్క్ తెలియజేశాడు. యువ ఆటగాళ్ల సత్తా, బలమైన డొమెస్టిక్ క్రికెట్, అద్భుతమైన మేనేజ్‌మెంట్%ఖ్రీశ్రీ ష్త్రవంవ ఝనివ ×అఎఖు ఖ ఎశీఎఅఖుత్ టశీతీఎవ%. ఐపీఎల్ వంటి ప్రతిష్టాత్మక టోర్నీలు యువ ఆటగాళ్లను తీర్చిదిద్దుతూ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తం మీద, మిచెల్ స్టార్క్ వ్యాఖ్యలు టీమిండియాకు గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా, భారత క్రికెట్ నైపుణ్యానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదరణను మరోసారి రుజువు చేశాయి.

## ఫైనల్ మ్యాచ్‌కి కోట్లకు
# పైగా వ్యూస్






ఫైనల్ మ్యాచ్‌కి కోట్లకు పైగా వ్యూస్ ఇటీవల పాకిస్తాన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయవంతంగా ముగిసింది. పుష్కరకాలం తర్వాత మరోసారి భారత జట్టు ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్‌ను సొంతం చేసుకుంది. 2013లో ఎంఎస్ ధోనీ నాయకత్వంలో ట్రోఫీని గెలుచుకున్న టీమిండియా, ఈసారి రోహిత్ శర్మ సారథ్యంలో అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో భారత్ మొత్తం మూడు సార్లు ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచిన ఘనతను సాధించింది.ఈ మెగా టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్‌కి ప్రేక్షకాదరణ తిరుగులేని రీతిలో పెరిగింది. జియో హాట్‌స్టార్‌లో ప్రసారమైన ఈ మ్యాచ్ రికార్డు స్థాయిలో వ్యూస్ సాధించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన హోరాహోరీ ఫైనల్ 90 కోట్లకు పైగా వీక్షణలను అందుకున్నది.

అంతేకాదు మొత్తం ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌కు వచ్చిన వ్యూస్ సంఖ్య వింటే ఆశ్చర్యపోవడం ఖాయం.జాతీయ మీడియా నివేదికల ప్రకారం, ఈ మెగా ఈవెంట్‌కు 540.3 కోట్ల వ్యూస్ రాగా, 11,000 కోట్ల నిమిషాల పాటు వాచ్‌టైమ్ నమోదైంది. ఈ గణాంకం భారతదేశ (143 కోట్లు), చైనా (141 కోట్లు) జనాభా కంటే రెట్టింపు కావడం విశేషం. ఒకే సమయంలో 6.2 కోట్ల మంది ప్రేక్షకులు లైవ్‌లో మ్యాచ్ వీక్షించడం విశేషం.జియో హాట్‌స్టార్ డిజిటల్ సీఈఓ కిరణ్ మణి మాట్లాడుతూ, "ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి అద్భుతమైన ప్రేక్షకాదరణ లభించింది. కోట్లాది మంది వీక్షించే అవకాశం లభించింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య తొలి సెమీఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఒక్క రోజులోనే అత్యధికంగా సబ్‌స్క్రిప్షన్లు వచ్చాయి" అని తెలిపారు. ముఖ్యంగా హిందీ మాట్లాడే రాష్ట్రాల నుంచి 38 శాతం వీక్షణలు వచ్చాయని పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, గోవా, పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల నుంచి భారీగా వ్యూస్ వచ్చాయని వివరించారు.ఈ టోర్నమెంట్ ప్రేక్షకాదరణను పరిశీలిస్తే, డిజిటల్ మీడియా ఎలా విస్తరిస్తుందో స్పష్టంగా అర్థమవుతుంది. క్రికెట్ ప్రేమికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటమే కాకుండా, ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై వీక్షణలు విపరీతంగా పెరుగుతున్నాయి. టెక్నాలజీ అభివృద్ధి, ఇంటర్నెట్ అందుబాటులోకి రావడం వంటి అంశాలు ఈ విజయంలో కీలకపాత్ర పోషించాయి.ఇకపోతే ఛాంపియన్స్ ట్రోఫీ విజయం టీమిండియాకు మరోసారి గర్వకారణంగా నిలిచింది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో గెలిచిన ఈ ట్రోఫీ భారత జట్టు క్రీడా ప్రస్థానంలో మరో మైలురాయి అని చెప్పొచ్చు. భారత క్రికెట్ అభిమానులు ఈ విజయాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. భవిష్యత్తులో కూడా భారత జట్టు ఇలాంటి ఘన విజయాలను సాధించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# తొలిరౌండ్‌లోనే ఓడిన సింధు



## ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ

లండన్: ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్‌లో పివి సింధు తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. బుధవారం చైనీస్ తైపీకి చెందిన జి.ఇ. కిమ్‌తో తలపడిన సింధు.. తొలి గేమ్‌ను 21-19తో నెగ్గినా.. ఆ తర్వాత 13-21, 13-21తో మిగిలిన రెండు సెట్లను చేజార్చుకుంది. ఇక మహిళల సింగిల్స్‌లో మరో షట్లర్ మాల్విక బన్సోద్ గురువారం జరిగే తొలిరౌండ్ పోటీలో టాప్‌సీడ్, జపాన్‌కు చెందిన యమగుచితో తలపడనుంది. ఇక పురుషుల డబుల్స్‌లో మిశ్రా-కుంజేగమ్ జంట 9-21, 4-21తో కొరియా జంట చేతిలో ఓటమిపాలవ్వగా.. మహిళల డబుల్స్‌లో తానీసా కాస్ట్రో-అశ్విని పొన్నప్ప 20-22, 18-21తో చైనీస్ తైపీ జంట చేతిలో పోరాడి ఓటమిపాలయ్యారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆర్.కపూర్-గద్దే జంట 21-10, 17-21, 24-22తో చైనీస్ తైపీ జంటను ఓడించారు.

# ఫైనల్ బెర్త్ ఎవరిదో..?

### నేడు ముంబయి-గుజరాత్ జట్ల మధ్య డబ్ల్యుపిఎల్ ఎలిమినేటర్ పోరు

**రాత్రి 7.30గం౦ఎలకు**

ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో మరో రెండు మ్యాచ్‌లో మాత్రమే మిగిలాయి. ఐదుజట్ల మధ్య ఫిబ్రవరి 14న ప్రారంభమైన సీజన్-3 డబ్ల్యుపిఎల్ శనివారం జరిగే ఫైనల్‌తో ముగియనుంది. ఈ మ్యాచ్‌కు ముందు గురువారం ముంబయి-గుజరాత్ జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఫైనల్ బెర్త్‌పై హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ముంబయి జట్టు కన్నేయగా.. మరోవైపు తొలిసారి నాకౌట్‌కు చేరిన గుజరాత్ జట్టు కూడా ఫైనల్‌కు చేరాలని ఉవ్విళ్లూరుతోంది. 2023 తొలి సీజన్ విజేత అయిన ముంబయి జట్టు గత సీజన్‌లో ఫైనల్‌కు చేరడంలో విఫలమైంది. ఇక 2024 సీజన్, డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) ఈసారి గ్రూప్ దశను దాటలేకపోయింది. ఈ క్రమంలోనే గత రెండు సీజన్ల రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ఎలాగైనా కప్ కొట్టాలని పట్టుదలగా వుంది. ఢిల్లీ ఈసారి లీగ్ దశలో అదరగొట్టే ప్రదర్శనను కనబర్చి నేరుగా ఫైనల్‌కు చేరుకుంది. గురువారం ముంబయి-గుజరాత్ జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ విజేతతో ఢిల్లీ తలపడనుంది. డబ్ల్యుపిఎల్ సీజన్-3 ఫైనల్ శనివారం ముంబయిలోని బ్రాబౌర్న్ స్టేడియంలో జరగనుంది. సీజన్-3లో భాగంగా ఢిల్లీ జట్టు గ్రూప్ దశలో ఆడిన 8మ్యాచుల్లో ఐదు మ్యాచుల్లో గెలిచి 10పాయింట్లు(౦0.396 రన్‌రేట్)తో నేరుగా ఫైనల్‌కు చేరగా.. ముంబయి జట్టు ఖాతాలో కూడా 10 పాయింట్లు ఉన్నా (౦0.182) రన్‌రేట్‌లో వెనుకబడి 2వ స్థానానికే పరిమితమైంది. ఇక గుజరాత్ జెయింట్స్ జట్టు ఆడిన 8మ్యాచుల్లో 4మ్యాచుల్లో గెలిచి 4మ్యాచుల్లో పరాజయాన్ని చవిచూసింది. దీంతో 8పాయింట్లతో 3వ స్థానంలో నిలిచి తొలిసారి ఎలిమినేటర్‌కు అర్హత సాధించింది. ఇక స్మృతి మంధాన సారథ్యంలోని బెంగళూరు , దీప్తి శర్మ సారథ్యంలోని యుపి వారియర్స్ జట్లు కేవలం మూడు మ్యాచుల్లో గెలిచి మరో ఐదేసి మ్యాచుల్లో ఓటమిపాలయ్యాయి.

**జట్లు :** %ముంబయి : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), మాథ్యూస్, స్కీవర్ బ్రంట్, యాస్టికా భాటియా(వికెట్ కీపర్), అమేలియా కెర్, సజీవన్ సజన, అమన్‌జ్యోత్ కౌర్, సంస్కృతి గుప్తా, జి. కలిత, ఇస్మాయిల్, శిఖా ఇషికా.

గుజరాత్: అలైసే గార్డినర్(కెప్టెన్), వోల్వడార్ట్, బెత్ మూనీ(వికెట్ కీపర్), హేమలత, హర్లీన్ డియెల్, డోటిన్, సిమ్రన్ షేక్, తనూజ కన్వార్, సయాలీ, కశ్వీ గౌతమ్, ప్రియా మిశ్రా.



## క్రికెట్ వర్గాల్లో సంచలనంగా
# డానిష్ కనేరియా వ్యాఖ్యలు

పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ డానిశ్ కనేరియా మరోసారి తన గత అనుభవాలను బయట పెట్టి సంచలన ఆరోపణలు చేశారు. అమెరికాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అతను పాక్ జట్టులో తనకు ఎదురైన వివక్ష గురించి వివరించారు. ఈ వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి.

**పాక్ క్రికెట్‌లో వివక్ష**

డానిశ్ కనేరియా తన క్రికెట్ కెరీర్ పూర్తిగా నాశనం కావడానికి ప్రధాన కారణం తాను మైనారిటీలో ఉండటమేనని వెల్లడించాడు. పాకిస్థాన్‌లో హిందువుగా ఉన్న కారణంగా తనను తక్కువగా చూసేవారని, తనతో సహచరులు సరిగ్గా ప్రవర్తించేవారు కాదని చెప్పాడు. పాక్ జట్టులో తగిన గౌరవం, అవకాశాలు తనకు దక్కలేదని వాపోయాడు.నేను ఇప్పుడు అమెరికాలో ఉన్నాను కాబట్టి, పాక్‌లో ఎదురుకున్న వివక్ష గురించి మాట్లాడటానికి అవకాశం వచ్చింది,అని తెలిపాడు కనేరియా. పాక్ క్రికెట్‌లో చాలామంది తనను అణచివేసే ప్రయత్నం చేశారని, కేవలం మత కారణాల వల్లే తనను పూర్తిగా ఒంటరి చేశారని చెప్పాడు.

**షాహిద్ అఫ్రిదిపై తీవ్ర విమర్శలు**

డానిశ్ కనేరియా తనపై జరిగిన వివక్షలో పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిదిని ప్రధాన కారణంగా పేర్కొన్నాడు. "అఫ్రిది ఎప్పుడూ నన్ను మతం మారమని ఒత్తిడి చేసేవాడు. అతను క్రికెట్ కంటే కూడా మతాన్ని ఎక్కువగా ప్రచారం చేసేవాడు. నా జీవితాన్ని చాలా ఇబ్బందుల్లోకి నెట్టిన వ్యక్తి అతనే," అని తీవ్ర వ్యాఖ్యలు చేశాడు.అఫ్రిదితో పాటు మరికొందరు క్రికెటర్లు కూడా తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని, తనతో కలిసి భోజనం చేయటానికి కూడా ఇష్టపడేవారు కాదని చెప్పాడు. కానీ పాక్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్ హక్ మాత్రం తనకు ఎప్పుడూ మద్దతుగా నిలిచారని పేర్కొన్నాడు. "ఇంజమామ్ హక్కీ నిజమైన కెప్టెన్. అతను ఎప్పుడూ నా మతాన్ని మారమని ఒత్తిడి చేయలేదు. నన్ను గౌరవంగా చూసేవాడు," అని పేర్కొన్నాడు.



**పాక్ తరఫున కీలక ఆటగాడు**

డానిశ్ కనేరియా పాకిస్థాన్ జట్టుకు 61 టెస్టుల్లో ప్రాతినిధ్యం వహించాడు. తన స్పిన్ బౌలింగ్‌తో పాక్ జట్టుకు అనేక విజయాలను అందించాడు. అయితే, అతని కెరీర్ అనూహ్యంగా ముగిసింది. అతనిపై మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో క్రికెట్ కెరీర్ పూర్తిగా దెబ్బతిన్నది.అయితే, కనేరియా తనపై వచ్చిన ఫిక్సింగ్ ఆరోపణలను ఎప్పుడూ నేరుగా అంగీకరించలేదు. తన కెరీర్‌ను కావాలని నాశనం చేశారని చెప్పుకొచ్చాడు. "నేను మరికొంత కాలం క్రికెట్ ఆడే స్థాయిలో ఉన్నాను. కానీ వివక్ష, కుట్రల కారణంగా నా కెరీర్‌ను నాశనం చేశారు," అని ఆవేదన వ్యక్తం చేశాడు.

**పాక్ క్రికెట్‌లో వివక్ష**

డానిశ్ కనేరియా చేసిన ఆరోపణలు కొత్తవి కావు. పాకిస్థాన్ క్రికెట్‌లో మైనారిటీలకు తగిన గౌరవం లభించదని గతంలోనూ పలువురు పేర్కొన్నారు. పాక్ జట్టులో ముస్లిం క్రీడాకారులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని, మైనారిటీలను పట్టించుకునేది లేదని పలువురు విమర్శించారు.ఇంతకుముందు మాజీ పాక్ పేసర్ షోయబ్ అక్తర్ కూడా ఇదే విషయాన్ని చెప్పాడు. "కనేరియా ఒక మంచి బౌలర్. కానీ మత వివక్ష కారణంగా అతన్ని జట్టులో అంతగా

## చేతి కర్రతో నడుస్తున్న
## రాహుల్ ద్రావిడ్ అసలు ఏమైంది!

టీమిండియా మాజీ క్రికెటర్, దిగ్గజ ఆటగాడు రాహుల్ ద్రవిడ్ గాయపడిన వార్త క్రికెట్ ప్రేమికులను షాక్‌కు గురిచేస్తోంది. తన కొడుకు అన్వయ్‌తో కలిసి క్రికెట్ ఆడుతుండగా, గాయం కావడంతో ఆటను మధ్యలోనే విరమించుకోవాల్సి వచ్చింది. కాలికి గాయమై డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిన ద్రవిడ్‌కు చికిత్స అందించగా, ప్రస్తుతం ఆయన చేతికర్రల సహాయంతో నెమ్మదిగా నడుస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి, దీంతో అభిమానులు ఆయన ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**విజయ క్లబ్ తరఫున**

బెంగళూరులోని విజయ క్రికెట్ క్లబ్ తరఫున ఆడుతున్న సమయంలో చోటుచేసుకుంది. కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్ సిఏ) గ్రూప్-3 సెమీఫైనల్ మ్యాచ్‌లో ద్రవిడ్ తన కొడుకు అన్వయ్‌తో కలిసి బ్యాటింగ్ చేశాడు. 28 బంతుల్లో 29 పరుగులు చేసిన ద్రవిడ్, వికెట్ల మధ్య పరుగులు తీస్తున్న క్రమంలో నొప్పితో బాధపడ్డాడు. మొదట స్వల్ప నొప్పిగా అనిపించినా, తర్వాత తీవ్రత పెరగడంతో అతను డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయాడు.

**రాజస్థాన్ రాయల్స్ క్యాంప్**

రాహుల్ ద్రవిడ్ త్వరలో ప్రారంభం కానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. అయితే, ఇటీవల జైపూర్‌లో ప్రారంభమైన రాజస్థాన్ రాయల్స్ ప్రాక్టీస్ క్యాంప్‌లో ఆయన హాజరుకాలేదు. తాజాగా బుధవారం ద్రవిడ్ క్యాంప్‌కు చేరుకున్నప్పటికీ, కాలికి పెద్ద బ్యాండేజ్ ఉండటం, చేతికర్రల సాయంతో నెమ్మదిగా నడవడం చూసి అభిమానులు ఆశ్చర్యానికి గురయ్యారు.ద్రవిడ్ చేతికర్రలు ఉపయోగిస్తూ నడుస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో, అభిమానులు "ద్రవిడ్ త్వరగా కోలుకోవాలి" అంటూ సందేశాలు పంపిస్తున్నారు.

**ప్రభావం :** రాజస్థాన్ రాయల్స్ ఇప్పటికే (ఐపీఎల్) 2025 సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఆటగాళ్లు మైదానంలో తీవ్రంగా శ్రమిస్తున్నారు. టీమ్ మేనేజ్‌మెంట్ ద్రవిడ్ గాయం గురించి ఎటువంటి అధికారిక ప్రకటన ఇవ్వనప్పటికీ, అతను త్వరలో కోలుకుంటాడని చెబుతున్నారు.ద్రవిడ్ మానసిక స్థైర్యానికి పేరు పొందిన ఆటగాడు, తక్కువ సమయంలోనే గాయాన్ని అధిగమించి తిరిగి క్రీడా రంగంలో రాణిస్తాడని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక



## గ్రీన్ గ్లామర్‌లో సుప్రితా..
# వ్వాటే స్టన్నింగ్ లుక్

గ్లామరస్ యంగ్ బ్యూటీ సుప్రితా సోషల్ మీడియాలో తన గ్లామరస్ లుక్స్‌తో హల్‌చల్ చేస్తోంది. తాజాగా, గ్రీన్ కలర్ లెహంగా చోలీలో అదిరిపోయే అందంతో ఫోటోషుట్ చేసింది. ఈ స్టైలిష్ అవతార్‌లో ఆమె మరింత మెరిసిపోతోంది. ఖచ్చితంగా ఈ ఫోటోలు ఫ్యాన్స్‌కు కనువిందుగా మారాయి. ఎంతో క్యూట్ లుక్స్‌తో, అందమైన ఫోటోషుట్‌తో ఆకట్టుకుంటున్న సుప్రితా, తన నేటివిటీ, గ్లామర్ రెండింటినీ మిక్స్ చేస్తూ ఆకర్షణీయమైన పోజులు ఇచ్చింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గ్రీన్ కలర్ లెహంగా, అందమైన ఎంబ్రాయిడరీ బ్లౌజ్ ధరించిన సుప్రితా అందాలను ముస్తాబు చేసుకుంది. మెస్మరైజ్ చేసే ఎక్స్‌ప్రెషన్స్‌తో కేవలం తన లుక్స్‌తోనే కాకుండా, తన యాటిట్యూడ్‌తోనూ మెస్మరైజ్ చేసింది. ఎక్కడా హద్దులు దాటి కనిపించకుండా, కానీ క్యూట్ అండ్ గ్లామర్ లుక్‌ను పెర్ఫెక్ట్‌గా బ్యాలెన్స్ చేస్తూ తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించింది. లెహంగా ఫ్లోరల్ డిజైన్‌లో ఉండటంతో, ఈ డ్రెస్ ఆమెకు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ప్రత్యేకంగా ఫోటోగ్రఫీ కూడా నెచురల్ లైట్‌ను క్యాప్చర్ చేస్తూ సుప్రితా అందాన్ని మరింత హైలైట్ చేసింది. మీకంటూ ఒక గ్రీన్ ఫ్లాగ్ ఉండాలి అంటూ ఈ ఫోటోలను షేర్ చేసిన సుప్రితా, ఆ క్యాప్షన్‌కు తగ్గట్టుగానే ఓ ఫ్రెష్ గ్రీన్ లుక్‌లో కనిపించింది. సింపుల్ స్టన్నింగ్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తోంది. ఈ ఫోటోషుట్‌లో ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్, బాడీ లాంగ్వేజ్ అంతా కలిపి చాలా క్లాసీగా అనిపించాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో సుప్రితా పోస్ట్ చేసిన ఈ ఫోటోలు కేవలం కొద్ది గంటల్లోనే భారీ లైక్స్‌ను రాబట్టాయి. హాట్ లుక్స్‌లోనే కాదు, తన స్మార్ట్ ఫ్యాషన్ సెలెక్షన్స్‌తో కూడా స్పెషల్ క్రేజ్ తెచ్చుకుంటోంది. సినిమాల పరంగా ఇంకా పెద్ద అవకాశాలు రాకపోయినా, సోషల్ మీడియా ద్వారా మాత్రం మంచి క్రేజ్‌ను సంపాదించుకుంటోంది.

## రోషన్ 'ఛాంపియన్' గ్లింప్స్ విడుదల




శ్రీకాంత్ తనయుడు రోషన్ టాలీవుడ్‌లో మంచి ఎంట్రీ ఇచ్చిన తరువాత కొంత గ్యాప్ తీసుకుని 'పెళ్లిసందడి' ద్వారా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ తర్వాత మరో బ్రేక్ తీసుకున్న రోషన్, ఇప్పుడు 'ఛాంపియన్' అనే సినిమాతో తిరిగి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమా ఇప్పటి వరకు అంతగా హైప్ సృష్టించకపోయినా, తాజాగా విడుదలైన గ్లింప్స్ మాత్రం అందరిలో ఆసక్తిని పెంచుతోంది.

**ఛాంపియన్ గ్లింప్స్**

రోషన్ పుట్టినరోజు (మార్చి 13) సందర్భంగా 'ఛాంపియన్' సినిమా గ్లింప్స్ విడుదల చేశారు. ఈ వీడియో చూస్తుంటే, కథ రెండు కాలాలను ఆధారం చేసుకుని నడుస్తుందనిపిస్తోంది. తండ్రి కొడుకుల పాత్రలా రోషన్ డబుల్ రోల్ చేస్తున్నాడా? లేక జన్మాంతర కథా? అనే ప్రశ్నలు ఉత్కంఠను పెంచుతున్నాయి. కానీ ఈ రెండు కాలాల్లోనూ ఫుట్‌బాల్ ప్రధాన అంశంగా ఉండటం మరింత ఆసక్తికరంగా ఉంది. సినిమాలోని విజువల్స్, నేపథ్యం చూస్తుంటే రోషన్‌కు ఇది మాస్, యాక్షన్ మిక్స్ అయిన స్పోర్ట్స్ డ్రామాగా ఉండేలా అనిపిస్తోంది. గ్లింప్స్‌లోని హై స్టాండర్డ్ విజువల్స్, సెటప్, మేకోవర్ అన్నీ సినిమాపై భారీ అంచనాలు పెంచుతున్నాయి. మేకింగ్ ఈ చిత్రానికి ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తుండగా, వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై ప్రియాంక దత్, జెమినీ కిరణ్, జీకే మోహన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఆయన ఫుట్‌బాల్ నేపథ్యానికి తగ్గట్లు సంపూర్ణ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తారని అంచనా.



# హిట్టు లేక డీలా!

## నటవారసురాలు ఏదీ అంత సులువు కాదు!!

వరస చిత్రాలతో అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలు ఖుషికపూర్ అభిమానుల ముందుకు వచ్చింది. ది ఆర్చీస్ వెబ్ సిరీస్ తో ఆరంగేట్రం చేసిన ఖుషికపూర్ ఆ తర్వాత 'లవ్ యాపా'తో పెద్ద తెర ఆరంగేట్రం చేసింది. ఇది తమిళ చిత్రం లవ్ టుడేకి రీమేక్. ఈ సినిమాలో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ సరసన నటించింది. తాజాగా సైఫ్ ఖాన్ వారసుడు ఇబ్రహీం అలీఖాన్ సరసన 'నాదనియాం' అనే రొమాంటిక్ కామెడీలో నటించింది. ఖుషీ వరుస చిత్రాలలో నటిస్తున్నా ఫలితం శూన్యం. ఇవన్నీ బాక్సాఫీస్ వద్ద ఫ్లాపులుగా మారాయి. ముఖ్యంగా ఇటీవల తెరకు పరిచయమవుతున్న బాలీవుడ్ స్టార్ల వారసులు ఎవరూ ఆడియెన్ ని మెప్పించడంలో విజయవంతం కాలేదు. ఖుషీ కపూర్ లుక్స్ పరంగా ఓకే అనిపిస్తున్నా నటన పరంగా ఆశించిన రేంజులో లేదు. 'మామ్' శ్రీదేవి నటవారసత్వాన్ని నిలబెట్టాలంటే ఈ అమ్మడు ఇంకా చాలా విషయాలపై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందని విశ్లేషించారు. తాజా ప్రచార వేదికపై ఖుషి తండ్రి, ప్రముఖ నిర్మాత బోనీకపూర్ మాట్లాడుతూ.. శ్రీదేవి నటించిన మామ్ సీక్వెల్ లో ఖుషి నటిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై నెటిజనులు ఒక రేంజులో ఫైరయ్యారు. శ్రీదేవి నటవారసత్వాన్ని నిలబెట్టాలంటే అంత సులువు కాదని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. శ్రీదేవి సహజ నటి. ఆ స్థాయిలో వారసురాళ్లు రాణించడం అసాధ్యం అని పెదవి విరిచేస్తున్నారు. తాజాగా 'నాదనియాన్' నుంచి తిర్కిత్ ధూమ్ అంటూ సాగే పాటకు సంబంధించిన కొన్ని ఫోటో క్లిక్స్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారాయి. పాట చిత్రీకరణ సమయంలో ఖుషీకపూర్ తన వ్యక్తిగత మేకప్ టీమ్ తో సరదాగా జాలీగా గడిపేస్తున్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఖుషీ స్టాఫ్ ని చూస్తుంటే, నెలకు కనీసం 3-4 లక్షలు వారి జీతభత్యాలు మెయింటెనెన్స్ కోసమే ఖర్చు చేస్తోందని నెటిజనులు కామెంట్ చేస్తున్నారు.

# సౌందర్య మరణంపై ఆమె భర్త వివరణ





తెలుగు సినీ ఇండస్ట్రీలో తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు పొందిన నటి సౌందర్య మరణానికి సంబంధించి తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె మరణం ప్రమాదవశాత్తూ జరిగింది కాదని, ఇందులో కొన్ని కుట్రలు ఉన్నాయనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ఈ వ్యవహారంలో ప్రముఖ నటుడు మోహన్ బాబు పేరు కూడా వార్తల్లో ప్రస్తావించబడుతోంది.

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆరోపణలు**

సోషల్ మీడియాలో కొన్ని వర్గాలు సౌందర్య ఆస్తులకు సంబంధించి మోహన్ బాబు అక్రమంగా వాటాను స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లా సత్యనారాయణపురానికి చెందిన చిట్టిమల్లు అనే వ్యక్తి, హైదరాబాద్ శివారు జల్‌పల్లిలో ఉన్న గెస్ట్ హౌస్ ఒకప్పటి హీరోయిన్ సౌందర్యదని పేర్కొంటూ ప్రముఖ నిర్మాత, నటుడు మోహన్ బాబు బలవంతంగా దానిని స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, ఆ గెస్ట్ హౌస్‌ను తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అనాధ ఆశ్రమం లేదా మిలిటరీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు జిల్లా కలెక్టరేట్‌కు ఫిర్యాదు చేశారు.

**సౌందర్య భర్త రఘు స్పందన**

ఈ ఆరోపణలపై సౌందర్య భర్త రఘు అధికారికంగా స్పందించారు. ఆయన ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేస్తూ ఓ లేఖ విడుదల చేశారు. మోహన్ బాబుతో తమకు ఎలాంటి ఆస్తి వివాదాలు లేవని, ఈ విషయాన్ని అసత్య ప్రచారంగా కొట్టిపారేశారు. సౌందర్య, మోహన్ బాబుల మధ్య ఎలాంటి భూ లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. ఇద్దరి కుటుంబాల మధ్య గత 25 ఏళ్లుగా మంచి అనుబంధం ఉందని, ఎవరూ ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని కోరారు. తాను మోహన్ బాబును ఎంతో గౌరవిస్తానని, తమ కుటుంబం ఒకటే అని చెప్పారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను వెంటనే ఆపాలని రఘు విజ్ఞప్తి చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో మోహన్ బాబు సినీ పరిశ్రమలో ఓ విశిష్ట స్థానం సంపాదించుకున్నారు. ఆయన గతంలోనే సౌందర్యకు అత్యంత సన్నిహితుడిగా ఉన్నారని, ఆమె కెరీర్‌లో కీలకంగా మద్దతిచ్చారని సినీ వర్గాలు చెబుతుంటాయి. సౌందర్య మరణం విషాదం విమాన ప్రమాదంలో ఆమె చనిపోయింది. అయితే, ఆమె మరణానికి సంబంధించి అప్పట్లోనే కొన్ని వదంతులు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ ఆస్తి వివాదాల కోణంలో ఈ వార్తలు బయటకు రావడం గమనార్హం. సినీ పరిశ్రమలో పలు రకాల వార్తలు, వదంతులు ఎప్పుడూ లేవనెత్తబడుతూనే ఉంటాయి. కానీ సౌందర్య భర్త రఘు స్వయంగా స్పందించి, ఈ ఆరోపణల్ని ఖండించడం కీలకంగా మారింది. నిజం తెలుసుకోకుండా అనవసరమైన ఆరోపణలు చేయడం, వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లడం తప్పని, ఇలాంటి వదంతులను ప్రజలు నమ్మకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఈమె వయసు తగ్గుతుందా ఏంటి?

2001లో 'ఇష్టం' సినిమాతో టాలీవుడ్‌లో శ్రియా సరన్ అడుగు పెట్టింది. మొదటి సినిమానే భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్ర చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇష్టం సినిమాతో టాలీవుడ్‌లో జెండా పాతిన శ్రియా వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం రాలేదు. ఇష్టం సినిమా సూపర్ హిట్ కావడంతో వెంటనే స్టార్ హీరో నాగార్జున సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అప్పట్లో నాగార్జున సినిమాలో నటించే అవకాశం రావడం అనేది స్టార్ హీరోయిన్ కావడానికి దారి వంటిది అంటారు. అలా నాగార్జున నటించిన సంతోషం సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించినప్పటికీ ఎక్కువ గుర్తింపు ఈమెకే లభించింది. నాగార్జునతో సినిమా తర్వాత మరోసారి బాలకృష్ణతో సినిమాలో నటించింది. బాలకృష్ణ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ చెన్నకేశవ రెడ్డి సినిమాలో శ్రియా నటించింది. ఆ తర్వాత తరుణ్‌తో నువ్వే నువ్వే, ఉదయ్ కిరణ్ తో నీకు నేను నాకు నువ్వు, మెగాస్టార్ చిరంజీవితో ఠాగూర్ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి వరుసగా మూడు సంవత్సరాలు వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అర డజను సినిమాలు వరుసగా ఈమెకు సక్సెస్‌ను తెచ్చి పెట్టడంతో దాదాపు రెండు దశాబ్దాల పాటు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తెలుగులోనే కాకుండా హిందీ, తమిళ్, ఇంగ్లీష్ సినిమాలోనూ శ్రియా నటించిన విషయం తెల్సిందే. శ్రియా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు పాతిక ఏళ్లు అవుతోంది, అంతే కాకుండా ఆమె వయసు కూడా నాలుగు పదులు దాటింది. హీరోయిన్‌గా వరుసగా ఆఫర్లు దక్కడం లేదు. దాంతో కొన్నాళ్ల క్రితం పెళ్లి చేసుకుని తల్లిగా కూడా మారింది. పెళ్లి, పిల్లల తర్వాత సినిమా ఇండస్ట్రీ ఎందుకు, సోషల్ మీడియా ఎందుకు అని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ శ్రియా మాత్రం అలా అనుకోలేదు. వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. సోషల్ మీడియాలో తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఫ్యాన్స్‌ను మాత్రమే కాకుండా అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. సింపుల్ బ్లూ అండ్ బ్లాక్ కాంబోలో ఔట్ ఫిట్‌ను ధరించిన శ్రియా సరన్ ఎప్పటిలాగే మతి పోగొట్టే విధంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. శ్రియా అందం ముందు ఈమధ్య కాలంలో ఇండస్ట్రీలో అడుగు పెట్టి స్టార్ హీరోయిన్స్‌గా గుర్తింపు తెచ్చుకున్న వారు సైతం దిగదుడుపే అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో శ్రియా ఈ ఫోటోలను షేర్ చేసిన వెంటనే లక్షల్లో లైక్స్ వస్తున్నాయి. అంతే కాకుండా ఈమె వయసు పెరుగుతుందా, తగ్గుతుందా అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇష్టం సినిమాలో ఎంత క్యూట్‌గా ఉందో ఇప్పుడు కూడా అంతే క్యూట్‌గా అందంగా ఉందని కొందరు ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.



TELUGU RASTRAM . Printed, Published and Owned by AITHABATHULA RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: AITHABATHULA RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339